

' చలనం లేని ప్రభుత్వం '

మహబూబ్ నగర్ : గత 37 రోజులుగా పాఠశాలలో పనిచేసే స్వీపర్లు జిల్లా కేంద్రంలో రిలే నిరాహార దీక్షలు చేస్తున్న ప్రభుత్వంలో చలనం లేదని స్కూల్ స్వీపర్ల సంఘం అధ్యక్షులు ఘటన అన్నారు. మంగళవారం దీక్షా శిబిరంలో వారు మాట్లాడుతూ రోజులు గడుస్తున్న ప్రజాప్రతినిధులు స్థానిక ఎమ్మెల్యేలు, మంత్రులు స్పందించకపోవడం వల్ల వైఖరిని అర్థం చేసుకోవాలని సంఘం నాయకులు విజ్ఞప్తి చేశారు. అసెంబ్లీ సమావేశాలకు సన్నద్ధమవుతున్నారు కానీ ఈ సమావేశాలలో ప్రజల సమస్యలు పరిష్కరించడం మీద దృష్టి పెట్టకుండా రాష్ట్ర ప్రజా ప్రతినిధులు సమయాన్ని వృధా చేస్తున్నారని వారు ఆవేదన వినిపించారు. ప్రభుత్వ వైఖరిలో మార్పు రాకుంటే సమరశీల పోరాటాలకు అర్థమవ్వాలని వారు తెలిపారు.పాఠశాల స్వీపర్లు చేస్తున్న పోరాటానికి పౌర సమాజము ప్రజా సంఘాలు మేధావులు సంఘీభావం తెలపాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో, బాలగౌడు, బాలరాజు ,వెంకటేష్, వెంకటన్న ఆంజనేయులు, బంధన్న, పాల్గొన్నారు.

నవతెలంగాణ

మహబూబ్‌నగర్

1

బుధవారం 2 ఆగస్టు 2023



రోడ్డు ఇరుపక్కల మొక్కలు నాటాలి : ఎంపీడీఓ

నవతెలంగాణ బాలానగర్



వర్షాలు తగ్గుముఖం పడుతున్న దృష్ట్యా మిగిలిపోయిన మొక్కలన్నీ నాటాలని మండల అభివృద్ధి అధికారి కృష్ణారావు మంగళవారం నేరలపల్లి. గుండెడు. పెద్దయిపల్లి గ్రామాలలో రోడ్డు విరుపక్కల మొక్కలను నాటుతున్న వారిని పరిశీలిస్తున్న ఎంపీడీవో కృష్ణారావు మండలంలోని అన్ని గ్రామాలల్లో నాటడం నాటడం పూర్తయిందన్నారు ఈ జెసీను ఆదేశించారు.

ఉమామహేశ్వర రిజర్వాయర్ వద్దు ..

భూములే దిక్కు ?

- ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే లాజిక్
- రిజర్వాయర్ వద్దంటున్న రైతులు
- గొలుసు కట్టు చెరువులు నింపితే మేలు
- కాల్వల ద్వారా సాగునీరిస్తే చాలు
- అధికారిక ప్రతిపాదనలు లేవు : సర్పంచ్

గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మండలంలో లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా వ్యవసాయానికి సాగునీరు అందించేందుకు సర్వేలు నిర్వహించారు.వ్యవసాయ భూములకు ఎలాంటి డోకా లేదని రైతులు లిఫ్ట్ ఇరిగేషన్ పట్ల ఆమోదం వ్యక్తం చేశారు. ప్రస్తుతం గత తొమ్మిదేండ్లుగా అధికార పార్టీ పాత లిఫ్ట్ ఇరిగేషన్ సర్వేలను రీసర్వేల పేరుతో లిఫ్ట్ ఇరిగేషన్ కాదని రిజర్వాయర్ నిర్మించేందుకు సర్వేలు చేస్తున్నామని చెప్పుకుంటున్నారు. మండలంలోని మైలారం గ్రామం వద్ద రిజర్వాయర్ ఏర్పాటు అనడంతో ఈ ప్రాంత రైతులు వద్దంటూ నిరసన ఆందోళన కార్యక్రమాలు గతంలో చేపట్టారు . 'ఈ విషయమై నతెలంగాణ కథనం..



నవతెలంగాణ - బల్మూరు

నాగర్ కర్నూల్ జిల్లా బల్మూరు మండల పరిధిలోని మైలారం గ్రామ సమీపాన మైలారం గట్టు నుండి తూర్పు దిశగా ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న గుడిబండ చెన్నకేశవ ఆలయం గుట్టను కలుపుతూ ఉమామహేశ్వర రిజర్వాయర్ నిర్మాణం జరుగుతుందని.. ఈ విషయమై వ్యవసాయ భూములు పోతాయని, ఊరు విడిచిపెట్టి వెళ్లాలని, మన ఊరు ఒక్కటే లేచిపోతుందని గ్రామస్తులు రైతులు అనేక రకాలుగా చర్చించుకుంటున్నారు. స్థానిక అధికార టిఆర్ఎస్ నాయకులు మాత్రం త్వరలోనే రిజర్వాయర్ నిర్మాణానికి శంకుస్థాపన జరుగుతుందని స్వయంగా సీఎం కేసీఆర్ వస్తున్నారని చెప్పుకుంటున్నారు. గ్రామస్తులలో రోజురోజుకు చర్చలతో పాటు ఆందోళన



కూడా వ్యక్తపరుస్తున్నారు. మైలారం గ్రామం తో పాటు అటు కొండనాగుల, కంబగిరి, గుడిబండ ,బల్మూరు గ్రామాల రైతుల భూములు సుమారుగా 1500 ఎకరాల మేరకు రిజర్వాయర్ నిర్మాణంలో పోతుందని ఆయా గ్రామాల ప్రజలు ఊహాగానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా ఆయా గ్రామాల్లోని ప్రతిపక్ష పార్టీల నాయకులు ఉమామహేశ్వర రెజర్వాయర్ బూటకమని అంటున్నారు. అధికార పార్టీ వారు ఎన్నికల సమయంలోనే వచ్చి సాగునీరని.. రిజర్వాయర్ నిర్మాణం అని.. ఓట్లు దండుకునేందుకే ఇలాంటి ప్రచారాలు చేస్తున్నారని చెప్తున్నారు.

ఈ ప్రాంతంలోని రైతులము భూములు కోల్పోతామని రిజర్వాయర్ వద్దంటూ గతంలో అనేక సందర్భాల్లో రైతులు ఆందోళన చేసిన సంఘటనలు ఉన్నాయి. అయినప్పటికీ ఎన్నికల సమయంలో అధికార పార్టీ నాయకులు రిజర్వాయర్ నిర్మిస్తామని సర్వేలు చేయిస్తూ ఆందోళనకు గురి చేస్తున్నారని ఆయా గ్రామాల రైతులు విచారం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు రిజర్వాయర్ గురించి తర్వాత ఆలోచిద్దాం కానీ మా పార్టీ అయితే ఓట్లు వేయండి అని చెప్పి ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకుంటున్నారని ప్రతిపక్షాల వారు ఆరోపిస్తున్నారు. గొలుసు కట్టు చెరువులైన కొత్తచెరువు రాయనేని కుంట బొల్లారం కుంట ఎల్లమ్మ కుంట తాటికుంట మైలారం ఊర చెరువు వంటి చెరువులను నింపినట్లైతే ఈ ప్రాంతానికి సాగునీటి సమస్య పూర్తిగా తీరుతుందని రైతులు కోరుతున్నారు.

రిజర్వాయర్ పనులను అడ్డుకుంటాం

రిజర్వాయర్ నిర్మాణానికి ప్రభుత్వ నుంచి అధికారికంగా ఎలాంటి ప్రతిపాదనలు లేవు. రిజర్వాయర్ నిర్మాణం జరిగినట్లయితే గ్రామానికి ఎంతో నష్టం జరుగుతుందని రిజర్వాయర్ పనులను అడ్డుకుంటామని సర్పంచ్ తెలిపారు.

తాటికుంట మైలారం ,సర్పంచ్ శ్రీనివాసులు,



రిజర్వాయర్ నిర్మాణం కాకుండా గొలుసుకట్టు చెరువులు నింపాలి



రిజర్వాయర్ నిర్మాణం చేపడితే మైలారం గ్రామం పూర్తిగా లేకుండా పోతుంది. ప్రధానంగా మా గ్రామం ఒక్కటే ఖాళీ అవుతుంది. రిజర్వాయర్ నిర్మాణం కాకుండా గొలుసుకట్టు చెరువులు నింపితే ఈ ప్రాంతం సాగు నీటితో సస్యశ్యామలమవుతుంది. ప్రభుత్వం నుండి ఎలాంటి అధికారిక జీవోలు గాని ప్రతిపాదనలు గాని లేనప్పటికీ అధికార పార్టీ వారు రిజర్వాయర్ నిర్మాణం అవుతుందని చెప్పుకోవడం ఓ బూటకం. గ్రామస్తులను రైతులను ఆందోళన పరచడమే అవుతుంది. గ్రామస్తులం అందరం ఏకగ్రీవ తీర్మానంతో రిజర్వాయర్‌ను అడ్డుకునేందుకు ఇప్పటికే తీర్మానం చేసుకున్నాము.

ఎలికంటి శ్రీనివాసులు,
మైలారం గ్రామ సర్పంచ్.

ఆగస్టు 9,10 న మహా ధర్నా

నవ తెలంగాణ- మహబూబ్‌నగర్



కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసిస్తూ ఆగస్టు 9 10 తేదీలలో మహా ధర్నా నిర్వహిస్తున్నట్లు ఆల్ ట్రేడ్ యూనివర్సిటీ ప్రకటించారు. మంగళవారం సెంట్రల్ ట్రేడ్ యూనియన్ సమావేశం ఇండస్ట్రియల్ లోనే భవన నిర్మాణ కార్మిక సంఘం ఆఫీసులో నిర్వహించారు. బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు కృష్ణమోహన్, సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిల్లే గోపాల్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి ,ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి రామ్మోహన్, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు రాములు యాదవ్ ,ఐఎఫ్టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి సి వెంకటేష్ హాజరై నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశవ్యాప్తంగా ఆగస్టు 9 ,10 తేదీల్లో జరిగే మహాపాడావును మహాధర్నాను జిల్లాలో ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక సంఘాలు విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఎల్ఐసి ,పోస్టల్, బ్యాంకు ,బొగ్గు గనులు రైల్వే డిఫెన్స్ తదితర సంఘాల భాగస్వామ్యం ఉందని వారంతా 9వ తేదీ జిల్లా కేంద్రంలో మహా ధర్నాలో వేలాదిగా పాల్గొనాలని 10వ తేదీ నియోజకవర్గ కేంద్రాలు మరియు పారిశ్రామిక ప్రాంతమైన బాలనగర్ భూత్పూర్ కేంద్రాల్లోనూ విజయవంతం చేయాలని వారు కోరారు. లేబర్ కోడ్లను తెచ్చి కార్మిక చట్టాల నిర్వీర్యపరచడం , కార్పొరేట్ రంగాలను ప్రోత్సహించడం, కనీస వేతనం రూ. 26 వేలు అమలుపరచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్‌టియు నాయకులు మూడా చైర్మన్ గంజి వెంకన్న ,సీఐటీయూ నాయకులు రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ బాస్కెట్ బాల్ టోర్నీకి జిల్లా క్రీడాకారుల ఎంపిక

నవతెలంగాణ- మహబూబ్ నగర్





జిల్లాకు చెందిన ఇద్దరు క్రీడాకారులు పాండిచ్చేరిలో ఈనెల 3 నుంచి 9వ తేదీ వరకు జరిగే 48వ సబ్ జూనియర్ నేషనల్ బాస్కెట్ బాల్ టోర్నీకి ఎంపికయ్యారు. కె. రాజా రాంచరణ్ గౌడ్ (కొౌకుంట్ల మండల కేంద్రం), జిల్లా కేంద్రానికి చెందిన కె.సాయినిఖిత జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటున్నారు.. రాజా రాంచరణ్ గౌడ్ ఆరేళ్ల నుంచి బాస్కెట్ బాల్ లో శిక్షణ తీసుకుంటూ విశేష ప్రతిభ కనబరుస్తున్నాడు. పలు రాష్ట్రస్థాయి టోర్నీల్లో జిల్లాకు ప్రాతినిధ్యం వహించిన రాంచరణ్ గౌడ్ తొలిసారిగా జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటున్నాడు. అదే విధంగా సాయినిఖిత తొలిసారిగా జాతీయస్థాయి బాస్కెట్బాల్ పోటీలకు ఎంపికైంది.

62 మంది బాలలకు రక్షణ : ఎస్పీ

మహబూబ్ నగర్ : జనవరి నెలలో ఆపరేషన్ స్మైల్ ద్వారా 2023 ఏడాది ఇప్పటివరకు 62 మంది బాలిక రక్షణ కల్పించినట్లు జిల్లా ఎస్పీ నరసింహ తెలిపారు. మంగళవారం ఎస్పీ ఆదేశాల మేరకు పట్టణంలో పళ్ళు షాపింగ్ మాల్స్ ను బృందం సభ్యులు తనిఖీలు నిర్వహించారు. 22, జూలైలో ఆపరేషన్ ముస్కాన్ ద్వారా 40 మంది బాల బాలికల రక్షణ కల్పించినట్లు వారు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా బాలలకు హక్కులను కల్పించడానికి ఆపరేషన్ ముస్కాన్-4 బృందం జూలై 1 నుండి 31 వరకు చేసిన రెస్క్యు ఆపరేషన్ కృషి ఫలించిందనీ ఆయన పేర్కొన్నారు.జనవరిలో ఆపరేషన్ స్మైల్ ద్వారా 22 మంది బాలలను రక్షించగా, మొత్తంగా ఈ సంవత్సరం ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ ద్వారా 73 మంది బాలబాలికను రక్షణ కల్పించినట్లు ఎస్పీ తెలిపారు. ఈ ఆపరేషన్ లో పోలీస్ శాఖ, విద్యాశాఖ, రెవెన్యూ శాఖ, కార్మిక శాఖ, బాలల రక్షణ విభాగం అధికారులు భాగమయ్యరని పేర్కొన్నారు.ఎవరైనా బాల కార్మికులను గుర్తించినవారు డయల్-100 లేదా 1098 కు ఫోన్ చేసి సమాచా రం అందించాలని కోరారు. ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమంలో ఇంచార్జి ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి,సత్యపాల్,జగదీశ్, నర్సింహా,మోహన్,సరస్వతి, లక్ష్మి పాల్గొన్నారు.

ఘనంగా ఆటో డ్రైవర్ల దినోత్సవ వేడుకలు



మహబూబ్ నగర్ : ఐఎన్టీయూసీ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ చౌరస్తాలో మంగళవారం ప్రపంచ ఆటో డ్రైవర్ల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్నారు. ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు రాములు యాదవ్ మాట్లాడుతూ ప్రజలకు సేవలు అందించడంలో ఆటో డ్రైవర్లు ముందుంటారని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో కూడా ఆటో డ్రైవర్లు పోరాడినట్లు తెలిపారు. ప్రభుత్వం ఆటో డ్రైవర్ల కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. డబుల్ బెడ్ రూంలతోపాటు హెల్త్ కార్డులు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆటోడ్రైవర్లకు బ్యాంక్ లతో సంబంధం లేకుండా సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని కోరారు. భవన నిర్మాణ కార్మికులకు అమలు చేస్తున్న మాదిరిగా సంక్షేమ పథకాలు ఆటో డ్రైవర్లకు వర్తింపజేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ఎండి. బాబుమియా, గోపాల్, బాల్ రాజు, అంజనేయులుగౌడ్, రవి, మోహన్, మల్లేష్, శేఖర్, గోపాల్, రమేశ్, నాగేష్. చెన్నయ్య, మురళి, అంజ నేయులు, ఫాజిల్, రాజు, ఖాదర్, వెంకటేశ్, తిరుపతయ్య, గోపికృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జీవో 46తో పోలీస్ అభ్యర్థులకు తీవ్ర అన్యాయం



మహబూబ్ నగర్ : రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 46 వల్ల ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా పోలీస్ రిక్రూమెంట్ అభ్యర్థులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ అన్నారు. మంగళవారం స్థానిక ఏఐఎస్ఎఫ్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ మాట్లాడుతూ జీవో 46ను రద్దు చేసి పాత పద్ధతిలోని నియామకాలు చేసి పోలీస్ అభ్యర్థులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.2016 ,2018 పోలీస్ కానిస్టేబుల్ నోటిఫికేషన్ లలో మాదిరిగానే, 2022లో వెలువడిన పోలీస్ కానిస్టేబుల్ నోటిఫికేషన్ లో పోస్టులు రాష్ట్రస్థాయి పోస్టులు గానే ఉండాలని కోరారు. అలాకాకుండా ప్రభుత్వము జీవో 46 ను తెచ్చి జిల్లా స్థాయి పోస్టులుగా క్రోడీకరించి సైబరాబాద్, హైదరాబాదు ,రాచకొండ కమిషనరేట్లకు 53శాతం కేటాయించి వెనుకబడిన నారాయణపేట, గద్వాల ,వనపర్తి, జిల్లాలకు కేవలం 3శాతం కేటాయించడం వల్ల అభ్యర్థులకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని అన్నారు. దీనిపై ప్రభుత్వం వెంటనే స్పందించి జిల్లా పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులకు న్యాయం చేయాలని లేని పక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

'వక్ఫ్ బోర్డుకు జ్యూడీషియల్ అధికారం ఎందుకు కల్పించలేదు '

మహబూబ్ నగర్ : వర్ఫ్ బోర్డుకు జ్యూడిషియల్ అధికారాలను రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు కల్పించడం లేదని జిల్లా కాంగ్రెస్ మైనార్టీసెల్ అధ్యక్షుడు ఎండి. ఫయాజ్ ప్రశ్నించారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రేవంత్ రెడ్డి గురించి బీఆర్ఎస్ మైనార్టీ నేతలు ఇష్టానుసారంగా మాట్లాడడం సరికాదన్నారు. ముస్లింలు రోడ్డుపైకి వచ్చి జిల్లా కేంద్రం న్యూటౌన్ లోని వక్ఫ్ భూములను కాపాడుకున్నారనికా తెలిపారు. సీఎం కేసీఆర్ ముస్లింలకు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి నేర్చవేర్చలేదన్నారు. హైటెక్ సిటీ లో పది ఎకరాల్లో ఇస్లామిక్ సెంటర్ ఏర్పాటు చేస్తామని మరిచిపోయారని ఆరోపించారు.. 12 శాతం రిజర్వేషన్లపై ముస్లింలను మోసం చేశారని దుయ్యబట్టారు. మహబూబ్‌నగర్ అసెంబ్లీ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జె.చంద్రశేఖర్ మాట్లాడుతూ. గొర్రెల పథకమంటూ రాష్ట్ర ప్రభుత్వం కురుమ యాదవులను మోసం చేస్తున్నదని ఆరోపించారు.గొర్రెల పథకంకింద ప్రతి గ్రామంలో 40 మంది రూ.43వేల చొప్పున డీడీలు కట్టారని, కాని కేవలం ఆరు మందికే ఇవ్వడం సరికాదన్నారు. ఆరుమందికే ఇవ్వాలనుకున్నప్పుడే 34 మంది నుంచి ఎందుకు డీడీలు కట్టించుకుంటున్నారని ప్రశ్నించారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి కురుమ యాదవు కు గొర్రెల పథకం కింద యూనిట్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో అన్ని రకాల వైద్య సేవలు ఉన్నాయని మంత్రి అంటున్నారని తెలిపారు. మరి అన్ని సేవలు ఉంటే నిరుపేదలు ప్రైవేట్ ఆస్పత్రులకు ఎందుకు వెళుతున్నారని ప్రశ్నించారు. సమావేశంలో నాయకులు ఫకృద్దీన్ ఖురేషి, రమేశ్ నాయక్, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు .

బతుకమ్మలతో జీపీ కార్మికుల నిరసన



మహబూబ్ నగర్ : గ్రామపంచాయతీ కార్మికులు హక్కుల కోసం నిరవధిక సమ్మె కు జిల్లా దళిత్ కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు మారుగళ్ళ సాయిబాబా తెలిపారు. మంగళవారం రూరల్ మండలం ఎంపీడీవో కార్యాలయం ముందు చేస్తున్న సమ్మెలు ఆయన మాట్లాడుతూ మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వారి న్యాయమైన కోరికలను తీర్చాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ తరఫున డిమాండ్ చేస్తుందన్నారు.మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేస్తూ సమాన పనికి సమాన వేతనాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మండల నాయకులు ఎస్సీ సెల్ అధ్యక్షులు బాలయ్య, రఘు, మురళి, పట్టణ ఎస్సీ సెల్ నాయకులు ఎల్లయ్య, రాముడు బుచ్చన్న, శ్రీనివాసులు, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తాహెర్ తదితరులు పాల్గొన్నారు.



బాలానగర్ : బాలానగర్ మండల కేంద్రంలో జాతీయ రహదారి బస్టాండ్ కూడలి వద్ద మంగళవారం పంచాయతీ కార్మికులు వినూత్న రీతిలో నిరసన తెలిపారు. సీఎం కెసిఆర్ గారికి తమ జీతాలు పెంచాలని,గ్రామ పంచా యతీ కార్మికుల ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కెసిఆర్ చిత్రపటం తో,బతుకమ్మ లతో బాలానగర్ గ్రామంలో ర్యాలీ తీసి కేసీఆర్ మా సమస్యలు పరిష్కరించాలి కోరుతూ బొడ్డేమలు వేశారు.పంచాయతీ కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని 27 రోజుల నుండి సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో వాడవాడల్లో చెత్తాచెదారం పేరుకుపోయి దుర్గంత వాసన వెదజల్లు తుందన్నారు.

అభివృద్ధి విరోధకుల పైశాచిక ఆనందం

- మంత్రి శ్రీనివాస్ గౌడ్ అఫిడవిట్ అంశంపై కేంద్ర ఎన్నికల సంఘం ఇచ్చిన క్లీన్ చీట్ దాచిపెట్టి కోర్టులో తప్పుడు ఫిర్యాదులు
- విలేకరుల సమావేశంలో మున్సిపల్ చైర్మన్ కేసి నర్సింహులు, వైస్ చైర్మన్ గణేష్



మహబూబ్ నగర్ : మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ 2018 ఎన్నికల్లో తప్పుడు అఫిడవిట్ సమర్పించారని ఆరోపిస్తూ కోర్టులో పిటిషన్ వేసిన వ్యక్తి... అప్పటికే కేంద్ర ఎన్నికల సంఘం ఈ అఫిడవిట్ అంశంలో ఎలాంటి పొరపాటు లేదని ఫిర్యాదుదారునికి పంపించిన క్లీన్ చీట్ అంశాన్ని దాచిపెట్టినట్లు మున్సిపల్ చైర్మన్ కేసి నర్సింహులు తెలిపారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ మహబూబ్ నగర్ ను ఎవరు ఊహించని విధంగా అభివృద్ధి చేస్తున్న మంత్రిపై కొందరు కుట్రతో కావాలని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, అభివృద్ధి విరోధకులంతా కలిసి పైశాచిక ఆనందం పొందుతున్నారని ఆయన విమర్శించారు. 2018 ఎన్నికల్లో చట్ట ప్రకారంగానే మంత్రి అఫిడవిట్ దాఖలు చేశారని... ఈ అంశంపై కొందరు చేసిన ఆరోపణల నేపథ్యంలో అప్పుడే కేంద్ర ఎన్నికల సంఘం ఫిర్యాదుదారునికి మంత్రి శ్రీనివాస్ గౌడ్ అఫిడవిట్లో ఎలాంటి ట్యాంపరింగ్ జరగలేదని స్పష్టం చేసిందని మున్సిపల్ చైర్మన్ గుర్తు చేశారు. అయితే ఆ సదరు ఫిర్యాదు దారుడు ఎన్నికల అఫిడవిట్ కు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం ఇచ్చిన క్లీన్ చీట్ ను దాచిపెట్టి మరోసారి ఫిర్యాదు చేశారని ఆయన అన్నారు. ఈ అంశంలో బిజెపి నాయకులు, న్యాయవాదులైన మాజీ న్యాయశాఖ మంత్రి చంద్రశేఖర్ మరియు ఎన్ పి వెంకటేష్ అవగాహన లేకుండా మాట్లాడారని విమర్శించారు. అడ్వకేట్ అనే పదానికి అర్థం లేకుండా ప్రవర్తించారని అన్నారు. బ్లాక్ మెయిలర్ల మాటలు విని తప్పుడు మాటలు మాట్లాడవద్దని వారికి హితవు పలికారు. ఈ అంశంపై ప్రజలు అంతా గమనిస్తున్నారని అన్నారు. మొదటినుంచి ఈ అఫిడవిట్ అంశంలో కావాలని మంత్రిపై బురదజల్లే కార్యక్రమం ఒక ప్రణాళిక ప్రకారం జరుగుతున్నదని... మంచి పనులు చేసి ప్రజల హృదయాలు గెలవాలి కానీ ఇలా తప్పుడు ప్రచారంతో కాదని ఆయన అన్నారు. మంత్రి శ్రీనివాస్ గౌడ్ కు కేంద్ర ఎన్నికల సంఘం ఇచ్చిన క్లీన్ చీట్ ను దాచిపెట్టి మరోసారి కోర్టుకు వెళ్లారని మున్సిపల్ వైస్ చైర్మన్ గణేష్ అన్నారు. కోర్టులో ఒకటి జరిగితే బయట మరో తప్పుడు ప్రచారంతో ప్రజలని తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన విమర్శించారు. . విచారణ తర్వాత నిజా నిజాలు ప్రజలకు తెలుస్తాయన్నారు. ప్రజల హృదయాలను గెలవలేక పైశాచిక ఆనందం పొందుతున్నారని అన్నారు. మంత్రిపై జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని ప్రజలంతా గమనించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ముడా చైర్మన్ గంజి వెంకన్న, మార్కెట్ కమిటీ చైర్మన్ రెహమాన్, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు శివరాజ్, మైనారిటీ నాయకుడు జావేద్ బేగ్ తదితరులు ఉన్నారు.

కేసీఆర్ మోసానికి బీజేపీ పల్లవి

- కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి



మహబూబ్ నగర్ : మహబూబ్ నగర్ జిల్లాలో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మాణంలో కేసీఆర్ చేస్తున్న మోసాలకి బిజెపి పల్లవి పలుకుతుందని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి ఆరోపించారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ సోమవారం జిల్లా పర్యటనకు వచ్చిన కేంద్ర బిజెపి మంత్రి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి పచ్చి అబద్దాలు మాట్లాడారని వారు అన్నారు. పాలమూరు ఉమ్మడి జిల్లా రంగారెడ్డి జిల్లాకు త్రాగునీరు సాగునీరు అందించే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా ఇస్తామని 2014 ఎన్నికలలో మా కేంద్ర మాజీ మంత్రి సుష్మా స్వరాజ్, 2019 ఎన్నికలలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జాతీయ హోదా ఇస్తామన్న మాట నిలబెట్టుకోలేదని వారు ఆరోపించారు. ఇప్పటివరకు ఆ ప్రాజెక్టుకు జాతీయ హోదా రాకపోగా బచావత్ ట్రిబ్యునల్ కేసులో రాష్ట్ర ప్రభుత్వం తాగునీరు ప్రాజెక్టు అని వాదించిందని ఆయన గుర్తు చేశారు. ఏడు సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు ప్రాజెక్టు పనులలో పురోగతి లేదన్నారు. పార్లమెంటులో కేంద్ర మంత్రి షెట్కరి తెలంగాణ జాతీయ ప్రాజెక్టు బోధలు ఇవ్వమని ప్రకటించినప్పుడు అదే సభలో ఉన్న కిషన్ రెడ్డి ఎందుకు మాట్లాడలేదని ఆయన ప్రశ్నించారు. ఈ జిల్లాలో బిజెపి నాయకులు ప్రభుత్వం ఏమి చేసిందో ఎన్ని మోసాలు చేసిందో అదే గడియారం చౌరస్తాలో చర్చకు సిద్ధంగా ఉన్నామని మీరు రావడానికి సిద్ధంగా ఉన్నారా అని ఆయన ప్రశ్నించారు. ఇటు రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఏ జిల్లాకు తీవ్రంగా అన్యాయం చేసిందని వచ్చే కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో ప్రజలకు ప్రాజెక్టులకు సమన్యాయం చేస్తూ మేలు చేస్తామని వారు అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మీడియా కన్వీనర్ బెనహర్, పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, దళిత కాంగ్రెస్ జిల్లా కరీంనగర్ సాయిబాబా, అనిత తదితరులు పాల్గొన్నారు.

'ప్రజా సమస్యలు పట్టించుకోని ప్రభుత్వానికి ఓటుతో బుద్ధి చెప్పాలి '



మిడ్జిల్ : ప్రజా సమస్యలు పట్టించుకోని బీఆర్ఎస్ ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనంపల్లి అనిరుద్ రెడ్డి అన్నారు. ప్రజాహిత పాదయాత్రలో భాగంగా మంగళవారం మండలంలోని వస్పుల , వల్లపు రావు పల్లి, రాణి పేట గ్రామాలలో పాదయాత్ర నిర్వహించారు. గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మహిళలు డప్పు వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా నే,ప్రస్తుతం జనకర్షక పథకాలను ప్రకటిస్తూ,ఓట్ల కోసం కేసీఆర్ సర్కారు మోసం చేసేందుకు కుట్ర పన్నుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వర్షాలు వచ్చి ఆదివాసులు గిరిజనులు చనిపోతే పట్టించుకోకుండా పక్క రాష్ట్రాల కెళ్ళి రాజకీయాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధి కారంలోకి వచ్చిన వెంటనే రైతులకు పంట రుణమాఫీ చేస్తామని ,వంట గ్యాస్ ధరలు రూ.500కు తగ్గిస్తామ ని,ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ వసతి కల్పిస్తామన్నారు. రాష్టంలో ఖాళీగా ఉన్న ఉద్యోగ ఖాళీలను భర్తీ చేస్తామని, నిరుద్యో గులకు భృతి కల్పిస్తామన్నారు.సీఎం కేసీఆర్ పేదలకు కట్టిస్తానన్న డబుల్ బెడ్రూం ఇండ్లు ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. దళితుడిని సీఎం చేస్తానని చెప్పి మతమార్చడంలోని ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. కార్యక్రమంలో టీపీసీసీ సెక్రటరీ మహమ్మద్ గౌస్ రబ్బానీ, మండల అధ్యక్షుడు అల్వాల్ రెడ్డి డిసిసి కార్యదర్శులు సాయిలు, సంపత్ కుమార్, ఎంపిటిసిలు ఎండి గౌస్, నరసింహ, రాజారెడ్డి, సర్పంచ్ జంగయ్య, రాణి పేట గ్రామ అధ్యక్షుడు మల్లేష్ నాయకులు మల్లికార్జున్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, వెంకట్ రెడ్డి ,పర్వతాలు, ఉస్మాన్, సత్యం గౌడ్ ,జహంగీర్, హరి గౌడ్, కృష్ణయ్య శ్రీను నాయక్, శ్రీనివాస్ గౌడ్ ,వెంకటేష్ గౌడ్, రాములు, ప్రేమ్ రాజ్, కృష్ణ యాదవ్, చెన్నయ్య గౌస్, కాంగ్రెస్ పార్టీ జడ్చర్ల నాయకులు నిత్యా నందం,అశోక్ యాదవ్,సంపత్ కుమార్,రంగారావు, శంకర్ నాయక్, దుష్యంత్ రెడ్డి,అనిల్ రెడ్డి,వంశీ ధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమ నాయకుడు అయిన ఎమ్మెల్యేను విమర్శిస్తే సైన్యం : ఎంపీపీ

నవ తెలంగాణ- మిడ్జిల్

తెలంగాణ రాష్ట్ర కోసం మొదటి రాజీనామా చేసిన జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని వ్యక్తిగతంగా విమర్శిస్తే సహించమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిరుద్ రెడ్డిని ఎంపీపీ సుదర్శన్ బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు మన్నెం బాల్ రెడ్డి హెచ్చరించారు. మంగళవారం మండలంలోని వాడియాల సర్పంచ్ మంగమ్మ శ్రీనివాసులు స్వగృహంలో సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు జంగారెడ్డి మండల నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రజల సమస్యలు పట్టించుకోలేదని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాల ప్రజల సమస్యల కోసం పనిచేస్తున్న ప్రభుత్వంపై, జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పై వ్యక్తిగత విమర్శలు చేస్తే మండలంలో పాదయాత్రను అడ్డుకుంటామని హెచ్చరించారు. ప్రజాహిత పాదయాత్రతో మండలానికి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అనిరుద్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఏమి అభివృద్ధి చేస్తారని ప్రజలకు చెప్పాలి కానీ పనిచేసే ఎమ్మెల్యేలను విమర్శిస్తారన్నారు. అనిరుద్ రెడ్డి స్థాయిని మరిచి మాట్లాడుతున్నాడని తెలిపారు. జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని బీఆర్ఎస్ పార్టీ నాయకులను భూకబ్జా కోరలు అని అనడం అనిరుద్ రెడ్డికి తగదని కనీసం వార్డు నెంబర్ కూడా గెలవని నీవు తెలంగాణ రాష్ట్రం కొరకు పదవి త్యాగం చేసి నిరంతరం జడ్చర్ల నియోజకవర్గ అభివృద్ధి కొరకు అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని విమర్శించే స్థాయి నీది కాదని అన్నారు. విలేకరుల సమావేశంలో నాయకులు ప్రతాపరెడ్డి, జైపాల్ రెడ్డి ,శ్రీనివాసులు ,లక్ష్మణ్ పవర్, తిరుపతి నాయక్ ,జగన్ గౌడ్, గోపాల్ ,విజయ నాయక్ ,రవీంద్ర, శంకర్ ,పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



జీతాలు పెంచాలని చీపుర్లతో స్వీపర్ల వినూత్న ప్రదర్శన

వనపర్తి : జిల్లాలోని స్వీపర్లు జీతాల పెంపు తమ డిమాండ్లను నెరవేర్చాలని చీపుర్లతో వనపర్తి పట్టణంలో వినూత్న ప్రదర్శన నిర్వహించారు. కలెక్టరేట్ సమీపం రిలే నిరాహార దీక్ష శిబిరం నుంచి ఒక చేత ఏఐటీయూసీ జెండా మరో చేత చీపురు పట్టుకొని ప్రదర్శనలో పాల్గొన్నారు. మర్రికుంట, రామాలయం, పొట్టి శ్రీరాములు విగ్రహం, కొత్త బస్టాండ్, పాలిటెక్నిక్ కళాశాల మీదుగా రాజీవ్ చౌక్ వరకు ప్రదర్శన సాగింది. కనీస వేతనం రూ.లు 27,000, ఉద్యోగ భద్రత, చనిపోయిన వారి ఇంట్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని పెద్ద పెట్టిన నినాదాలు చేశారు. అనంతరం రాజీవ్ చౌక్ లో జరిగిన సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కే మోష మాట్లాడారు. ముఖ్యమంత్రి కెసిఆర్ కు, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రవల్లి దయాకర్ రావుకు ఎన్నో వినతి పత్రాలు ఇచ్చిన స్వీపర్లపై దయ కలగలేదన్నారు. ఈ నెల మూడో తేదీ నుంచి అసెంబ్లీ సమావేశాలు జరగనున్నాయని అధికార, ప్రతిపక్ష ఎమ్మెల్యేలు ప్రభుత్వం దృష్టికి తెచ్చి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. డిమాండ్ నెరవేరే దాకా పోరాటం కొనసాగిస్తామన్నారు. సిపిఐ పట్టణ కార్యదర్శి జె. రమేష్ స్వీపర్ల సంఘం జిల్లా అధ్యక్షులు శోభారాణి కార్యదర్శి ఖాజా పాషా, ఖయ్యూం,రషీద్, చంద్రమ్మ, సాయమ్మ బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి సెంటర్లో తల్లిపాల వారోత్సవాలు

నవతెలంగాణ- వనపర్తి



వనపర్తి జిల్లా కేంద్రంలోని బసవన్న గడ్డ 31వ వార్డ్ అంగన్వాడి సెంటర్ లో ఎస్ హెచ్ డి కార్యక్రమం, తల్లిపాల వారోత్సవాలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వార్డు కౌన్సిలర్ రాధాకృష్ణ, అనురాధ పాల్గొని ప్రసంగించారు. గర్భవతులు, బాలింతలు, చిన్నపిల్లలు బలమైన ఆహారం తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఏడు నుంచి మూడు సంవత్సరాల పిల్లలకి బాలామృతం, గుడ్లు పంపిణీ చేశారు. జీరో నుండి 6 సంవత్సరాల పిల్లల బరువులను కొలిచారు. వయసుకు తగ్గట్టు బరువు, ఎత్తు ఉండేలా పిల్లలకు సరైన ఆహారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో 31వ వార్డ్ కౌన్సిలర్ బండారు రాధాకృష్ణ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్, అంగన్వాడి టీచర్ శ్రీదేవి, ఆయా లావణ్య తదితరులు పాల్గొన్నారు.

ఆరవ తరగతి ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం : కలెక్టర్

నవ తెలంగాణ- వనపర్తి

నాగర్ కర్నూల్ జిల్లాలోని వట్టెం జవహార్ నవోదయ విద్యాలయంలో 6వ తరగతిలో ప్రవేశానికి ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 5వ తరగతి చదువుకుంటున్న విద్యార్థులు వచ్చే విద్యా సంవత్సరంలో 6వ తరగతి ప్రవేశం జవహర్ నవోదయ లో ప్రవేశం కోరే విద్యార్థులకు 2024 జనవరి 20 వ తేదీన పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకోడానికి 2023 ఆగస్ట్ 10వ తేదీని చివరి గడువు తేది గ నిర్ణయించినట్లు తెలిపారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు ఆన్లైన్ పోర్టల్ www.navodaya.gov.in లో లాగిన్ అయి ఆన్ లైన్ దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు.

విద్యార్థులకు దుస్తుల పంపిణి

కొత్తకోట : కొత్తకోట మున్సిపల్ కేంద్రంలోని ప్రభుత్వ బాలుర పాఠశాల, ప్రాథమిక ఉన్నత పాఠశాల లో విద్యార్థిని విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వచ్చిన స్కూల్ యూనిఫామ్స్ నోటు పుస్తకాలను కొత్తకోట ఉమ్మడి మండలాల మాజీ జడ్పిటిసి పొగాకు విశ్వేశ్వర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మంచి చదువులు చదువుకొని గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నారాయణమ్మ వెంకట్ రెడ్డి, ప్రిన్సిపల్ ప్రవీణ్ కుమార్, అపర్ణ, శివకుమార్, వినోద్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

చిన్నంబావి : మండల పరిధిలోని వెలుటూరు గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన దోమరి .వెంకటేశ్వర్లు (40). గుండెపోటుతో మరణించారు. విషయాన్ని తెలుసుకున్న కేఎం రావు చారిటబుల్ ట్రస్ట్ అధినేత కొత్త కళ్యాణ్ కుమార్ మృతి చెందిన కుటుంబ ఇంటికి వెళ్లి ఆయన భార్య ఇద్దరు కొడుకులు ఒక కూతురు ఉన్నారు. అలాగే ఆ కుటుంబానికి 20 వేల రూపాయల ఆర్థిక సాయం చేశారు. ఆ కుటుంబానికి అండగా ఉంటానని మనోధైర్యాన్ని ఇచ్చారు. ఆయనతోపాటు గ్రామస్తులు యువకులు ఉన్నారు.

ఎర్రగట్టు మైసమ్మ ఆలయంలో దొంగతనాలు

- కేసు నమోదు చేసి గాలిస్తున్న పోలీసులు...

మదనాపురం :మదనాపురం మండలంలోని ఎర్రగట్టు మైసమ్మ ఆలయంలో సోమవారం రాత్రి హుండీ దొంగతనం జరిగింది.ఆలయ కమిటి చైర్మన్ తిర్మలాయపల్లె నాగన్న తండ్రి మాసన్న 73 సంవత్సరాల వ్యక్తి పిర్యాదు మేరకు మంగళవారం స్థానిక ఎస్సై మురళి తెలిపిన వివరాల ప్రకారం... గుర్తు తెలియని వ్యక్తులు మైసమ్మ గుడిలోకి చొరబడి హుండీ లో ఉన్న డబ్బులు 1500, సామగ్రిని ఎత్తుకెళ్లినట్లు తెలిపారు.పక్కల ఉన్న కిరాణం దుకాణంలో కూడా తలుపులను తీసి అందులోని 2000 రూపాయల దొంగతనానికి పాల్పడినట్లు సూచించారు.గుర్తు తెలియని వ్యక్తుల ఆచూకి కోసం గాలిస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

కస్తూర్బా గాంధీ పాఠశాలలో వైద్య శిబిరం

పీపనగండ్ల : మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలిక పాఠశాలలో మంగళవారం వైద్య సిబ్బంది వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా పదిమంది విద్యార్థినిలకు కండ్ల కలకలు గుర్తించారు. వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు మండల వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల ఆ ప్రభుత్వం గా ఉండాలని అధ్యాపక బృందానికి సూచించారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు

ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుకు దరఖాస్తు చేసుకోండి

నవతెలంగాణ- వనపర్తి రూరల్

జిల్లాలోని అన్ని ప్రభుత్వ జిల్లా పరిషత్, మండల పరిషత్, ఎయిడెడ్ పాఠశాలల్లో పనిచేస్తున్నటువంటి ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, టి ఆర్ ఈఐఎస్. లొ పని చేస్తున్నటువంటి వారు పీజీటీ టీజీటీ ఉపాధ్యాయులకు 2023 సంవత్సరానికి గాను రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి అవార్డులను ప్రధానం చేయడం జరుగుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు తెలిపారు అర్హులైనటువంటి వారు ఈనెల 5 లో గా మండల విద్యాధికారులకు మీ ప్రతిపాదనలు సమర్పించాలని ఆయన తెలిపారు.

మీటర్ లీడర్స్ మహా ధర్నాకు బయలుదేరిన పెబ్బేరు మీటర్ లీడర్లు

నవతెలంగాణ- పెబ్బేరు

హైదరాబాద్ లో జరిగే మీటర్ లీడర్స్ ధర్నా కు పెబ్బేరు మీటర్ లీడర్లు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మీటర్ రీడర్స్ లందరూ మంగళవారం హైదరాబాదులోని ఇంద్ర పార్క్ దగ్గర ధర్నా చౌక్ బయలుదేరారు. తెలంగాణ రాష్ట్రంలోని విద్యుత్ మీటర్ల యూనియన్ హెచ్/101 పిలుపుమేరకు వెళ్తున్నట్లు తెలిపారు. సందర్భంగా వారు మాట్లాడుతూ 20 ఏళ్లుగా విద్యుత్ సంస్థ నమ్ముకొని పనిచేస్తున్న యజమాన్యం కు ఎలాంటి సంబంధం లేనట్లు ఉందని కాబట్టి మీటర్ లీడర్ అందరూ మహాధర్నా చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో ధూపం దశరథం, గోవింద్, మహేష్, మధు తదితరులు పాల్గొన్నారు.

నేడు పశువులకు ఉచిత టీకాలు

నవతెలంగాణ -రేవల్లి

గోపాల్ పేట్ , రేవల్లి మండల కేంద్రాల్లో గ్రామాలు బుధవారం పశువులకు పశుసంవర్ధక శాఖ తరపున (ఉచితంగా) గాలికుంటూ వ్యాధి నివారణ టీకాలు, నటల నివారణ మందులు, ముద్ద చర్మ వ్యాధి నివారణ టీకాలు, అందజేస్తున్నారని డాక్టర్ ఉదయ్ కుమార్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో పశువులు ఉన్న రైతులు సద్వినియోగం చేసుకోగలన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

నవ తెలంగాణ - కొత్తకోట

దేవరకద్ర నియోజకవర్గంలోని కొత్తకోట మండలం కానాయపల్లి గ్రామానికి చెందిన 4 కి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. వైస్ ఎంపీపీ వడ్డే శ్రీనివాసులు ఆధ్వర్యంలో వడ్డే నారాయణ 13వేలు, నాగమ్మ 48వేలు, ఎల్లన్న 16వేలు, సురేష్ నాయక్ 31వేలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు వచ్చాయని అట్టి చెక్కులను దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి బాధితులకు అందజేశారు. ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ అండగా ఉందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుంత మౌనిక, మాజీ జడ్పీటీసీ విశ్వేశ్వర్, హోటల్ రాజు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సత్యనారాయణ స్వామి పూజ

పెబ్బేరు : శ్రీ షిరిడి సాయి ఆలయంలో శ్రీ షిరిడి సాయి సేవా సమితి ఆధ్వర్యంలో అధిక శ్రావణ పౌర్ణమి సందర్భంగా మంగళవారం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయంలో అభిషేకాలు, గణపతి పూజ తో ప్రత్యేక పూజలు నిర్వహించి దంపతులతో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ, సాయి సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో సాయి సేవా సమితి సభ్యులు దరూర్ శ్రీనివాస్, హన్మంత్ రెడ్డి, రాజశేఖర్, బాలరాజు, శ్రీనివాస్ రెడ్డి, వెంకట్రామిరెడ్డి, శ్రీనాధ్, కిషోర్, రామకృష్ణ, అంజి శేఖర్, పాల్గొన్నారు.

విద్యార్థులు పుస్తక పఠనం పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలి

నవ తెలంగాణ - కొత్తకోట

కొత్తకోట పట్టణంలోని ప్రభుత్వ బాలికల ప్రాథమిక పాఠశాల యందు విద్యార్థులకు "జే.ఎస్. రాములు ఫౌండేషన్" స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో కథల పుస్తకాలు, రంగురంగుల బొమ్మలతో కూడిన పుస్తకాలు, దేశ నాయకుల జీవిత చరిత్ర, జంతువులు, పక్షులకు సంబంధించిన నీతి కథల పుస్తకాలును 15వ వార్డు కౌన్సిలర్ ఖాజా మైనుద్దీన్ , స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు సతీష్ రాజు అందించారు.కార్యక్రమంలో కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాములు,ఉపాధ్యాయురాళ్లు నర్సమ్మ, శిరీష, నాగమణి, కీర్తి చైతన్య తదితరులు పాల్గొన్నారు.

సమాచార పంపిణీలో సోషల్ మీడియా విప్లవం

- రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



వనపర్తి : సమాచార పంపిణీలో సోషల్ మీడియా విప్లవం రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. వనపర్తి తెలంగాణ భవన్లో నియోజకవర్గ అన్ని స్థాయిల ప్రజాప్రతినిధులు, అన్ని స్థాయిల పార్టీ బాధ్యులకు సోషల్ మీడియా శిక్షణా శిబిరాన్ని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మంగళవారం ప్రారంభించి మాట్లాడారు. సోషల్ మీడియా అత్యంత వేగంగా విస్తరిస్తోందన్నారు. విశిష్టమైన స్థానాన్ని సంపాదించిందన్నారు. విషయాల చేరివేతలో ఆధునికత చోటు చేసుకున్నదన్నారు. పెరిగిన సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్విని యోగం చేసుకోవాలన్నారు. ఎన్నికల ప్రచారంలో ఒకప్పుడు గోడరాతలు, బట్ట బ్యానర్లు, ఒక చిన్న జీపులదే గొప్ప ప్రచారం అని అభిప్రాయపడ్డారు. ఇప్పుడు మారిన ఆధునిక యుగంలో సంపూర్ణంగా పరిస్థితి మారిపోయిందన్నారు. దానిని నేర్చుకుని ఆచరించేందుకు మనం సిద్ధంగా ఉండాలన్నారు. జీవితం నేర్పిన పాఠాల నుండి ప్రజలు ఎంతో నేర్చుకుంటూ అన్ని విషయాలను నేర్చుకోవడం, తెలుసుకోవడం జరుగుతున్నదన్నారు. ప్రజలకు ఏమీ తెలియదు అనుకుంటే మనకన్నా అమాయకులు ఎవరూ ఉండరన్నారు. ఒకప్పటి దూరదర్శన్ స్థానంలో అనేక వందల న్యూస్ ఛానళ్లు వచ్చాయని గుర్తు చేశారు. ఒకప్పటి రెండు, మూడు పత్రికల స్థానంలో వందల, వేల పత్రికలు వచ్చాయన్నారు. ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియాలో సమూల మార్పులు వచ్చాయన్నారు. మారిన వార్తా ప్రపంచంలో సోషల్ మీడియాదే అగ్రస్థానం .. ఈ పేపర్ లకు ఆదరణ పెరుగుతున్నదన్నారు. చేసిన అభివృద్ధిని ప్రజలకు చెప్పుకుందామని, ప్రజలు ఆశీస్సులు అందిస్తారని మంత్రి చెప్పారు. ప్రజలిచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అన్ని రంగాలలో అభివృద్ధి చేశామన్నారు. రాష్ట్రంలోని మిగతా నియోజకవర్గాలకు భిన్నంగా మత్స్య కళాశాలను పెబ్బేరులో ఏర్పాటు చేశామన్నారు. పెబ్బేరు రహదారిలో ముందుచూపుతో వే సైడ్ మార్కెట్ ఏర్పాటుచేశామన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా 64 మినీ లిఫ్ట్ లు ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. వనపర్తికి జేఎన్టీయూ ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల సాధించామన్నారు. దేశంలో తొలి వ్యవసాయ డిగ్రీ కళాశాల వనపర్తిలో నెలకొల్పామన్నారు. ఎక్కడా లేనివిధంగా స్వంత డబ్బులతో క్షయ వ్యాధిగ్రస్తులకు బలవర్ధక ఆహారం అందిస్తున్నామన్నారు. కేంద్ర మంత్రి మాన్ సుక్ మాండవీయ ఈ కార్యక్రమాన్ని సోషల్ మీడియాలో అభినందించారన్నారు. మంత్రిగా ఉండి రాష్ట్రంలో అత్యధిక పల్లెనిద్రలు చేశామన్నారు. తెలంగాణ ఉద్యమంలో, బీఆర్ఎస్ పార్టీలో దివంగత గాయకుడు, కవి సాయిచంద్ సేవలు గొప్పవని గుర్తు చేశారు. తెలంగాణ ప్రకటన వచ్చిన వెంటనే వనపర్తిలో కళాకారులకు'పాటకు సత్కారం'పేరుతో 200 మందిని సన్మానించామన్నారు. కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ లోక్ నాథ్ రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్, జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, జిల్లా శిక్షణా తరగతుల చైర్మన్ పురుషోత్తం రెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త వంగూరు ప్రమోద్ రెడ్డి , సోషల్ మీడియా శిక్షకులు సత్యప్రసాద్ పెద్దపల్లి తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదకు సహాయం

ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలో పదో వార్డుకు చెందిన యాసిన్ భాష గత కొంతకాలం నుంచి అనారోగ్యానికి గురి అయ్యారు.ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు కే ప్రశాంత్ కుమార్ రెడ్డి మంగళవారం తన సొంత ఖర్చులతో నిత్యవసర సరుకులను తన పార్టీ కార్యకర్తలతో అందజేశారు. కార్యక్రమంలో మైనార్టీ టౌన్ అధ్యక్షులు జబ్బార్, బీసీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ గాండ్ల రఘు, షబ్బీర్ , కుర్షిద్, నాయకులు నిరంజన్ ,మొబైల్ కాజా, నరసింహ ,తదితరులు పాల్గొన్నారు..

పిన్నంచర్లలో అదనపు కలెక్టర్ డీఎఫ్ఓల పర్యటన



ఆత్మకూరు : వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం పిన్నంచర్లలో అదనపు కలెక్టర్ ఎస్ తిరుపతిరావు, డీఎఫ్ఓ నవీన్ లు మంగళవారం పర్యటించారు. జూనియర్ పంచాయతీ సెక్రటరీల రెగ్యులరైజేషన్లో భాగంగా ఇతర అధికారులతో కలిసి ఆత్మకూర్ మండలం పిన్నంచేర్ల గ్రామ పంచాయతీ లో పర్యటించామన్నారు. పంచాయతీ సెక్రటరీ పనితనం ప్రదర్శన సూచికలను పరిశీలించామని తెలిపారు. హరితహారం, సెగ్రిగేషన్ షెడ్, కార్యాలయ రికార్డులు, నర్సరీలు పరిశీలించామని ఒక ప్రాంతంలో పేర్కొన్నారు.

రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి

నవ తెలంగాణ- ఆత్మకూరు.

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు బీమా పథకం కొత్తగా పాసుబుక్కులు వచ్చినవారు 18-జూన్-2023 తేదీ లోపల భూమి రిజిస్ట్రేషన్ అయి ఉండాలి. ఇదివరకు ఎవరైనా రైతులు రైతుబంధుకు దరఖాస్తు చేసుకోకుండా ఉన్న ఇప్పుడు చేసుకోవడానికి అవకాశం కలదు.వయస్సు 18 సంవత్సరాలు నుండి 59 సంవత్సరాల వరకుగల వారు చివరి తేదీ 5 ఆగష్టు ,2023 వరకు కలదు కావున రైతులు పట్టా పాస్ బుక్ జిరాక్స్ ,ఆధార్ కార్డు జిరాక్స్, నామినీ ఆధార్ కార్డు జిరాక్స్, దరఖాస్తు ఫారం తో మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో ఇవ్వాలని పేర్కొన్నారు.

ఓటింగ్ యంత్రాలపై విస్తృత అవగాహన కల్పించాలి

వనపర్తి : ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పనితీరు పై వనపర్తి జిల్లాలో విస్తృతంగా ప్రచారం జరుగుతున్నదని, రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచనల మేరకు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఈవియం ల పై ప్రతి గ్రామం, ప్రతి వార్డులో ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీనికి అనుగుణంగా రెండు ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేసి అందులో ఈ.వి.యం లు అమర్చి ప్రజల వద్దకే వెళ్లి ఓటు ఏవిధంగా వేయాలి. ఈవియం పనితీరు, అనుమానాలు నివృత్తి చేస్తున్నారు. మొబైల్ వాహనం వెంట తెలంగాణ సాంస్కృతిక కళాకారులు ఉండి తమ ఆట పాటల ద్వారా ప్రజలను ఆకర్షిస్తూ వచ్చిన వారితో ఓటు వేయిస్తున్నారన్నారు. ప్రత్యేక మొబైల్ వాహనం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడమే కాకుండా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం, కలెక్టరేట్ కు వచ్చే ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఐ.డి.ఓ.సిలో రూమ్ నెంబర్ 10లో ఒక అవగాహన కేంద్రం ఏర్పాటు చేశామన్నారు. ప్రజావాణికి, ఇతర జిల్లా కార్యాలయాలకు వస్తున్న ఫిర్యాదు దారులు, ప్రజలు ఐ.డి.ఓ.సి లో ఏర్పాటు చేసిన అవగాహన కేంద్రంలో ఈ.వి.యం ద్వారా ప్రయోగ నమూనా ఓటు వేసి తన ఓటు తాను వేసిన గుర్తుకే పడుతుందని నిర్ధారణ చేసుకుంటున్నారు. ఈ.వి.యం ల పనితీరు పై మొబైల్ వాహనాల ద్వారా అవగాహన కల్పించడం పై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



కొత్తకోట : కొత్తకోట గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నిక్సన్ డిమాండ్ చేశారు. కొత్తకోటలోని ఎంపీడీఓ కార్యాలయం దగ్గర నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె 26వ రోజుకు చేరుకుంది. ఈ సమ్మెలో సీఐటీయూ మద్దతు ఇస్తూ నిక్సన్ మాట్లాడారు. మల్టీపర్పస్ వర్కస్ విధానాన్ని రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ప్రసాద్ ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కరీం,కార్మికులు బాలయ్య, వెంకటేష్, కమల్, బాలకొండయ్య భాస్కర్, నాగేష్, సహదేవుడు, తిరుపతయ్య, అశోకు,సాయిలు, శాంతన్న ఉషన్న, మేరమ్మ, గోవిందమ్మ పాల్గొన్నారు.

'మణిపూర్...మారణ హోమం'

రెండు నెలలుపైగా అక్కడ జరుగుతున్న మైతేయి అధికార పార్టీ వర్గీయులైన వాళ్ళ దురాగతాలు మే4 నుండి జరుగుతున్న సంఘటనలను ఆ నాటి వీడియోలల్లో చూస్తూ ఉంటే వాళ్ళుకూడా ఈ భరత మాత బిడ్డలన్న సంగతే మరచి...మదమెక్కిన మత దురహంకారంతో సాగిస్తున్న దమనకాండను చూస్తుంటే మనసును చింద్ర చేస్తది. ఆదివాసి బిడ్డలైన నాగ, కుకీ తెగలు గా మైనారిటీ లుగా ఆర్థిక, సామాజిక, రాజకీయ వెనుకబాటు తనం తో ఉన్న వారి మధ్యలో రిజర్వేషన్ల చిచ్చుపెట్టి.. మతవైశ్యమ్యాలను రెచ్చగొట్టి.. కొండలపై నివసిస్తూ.. బ్రిటిష్ కాలం నుంచి క్రిస్టియన్లుగా ఉన్న వీళ్లపై మతపరమైన దాడులు చేసి అత్యాచారాలు,హత్యలు జరుగుతున్నా ప్రభుత్వం రాష్ట్రానంత దిగ్బంధం చేసి...అక్కడ ఇంటర్నెట్ ని నిలుపుదల చేసి జరిగే ఏ దారుణాలను ప్రపంచానికి తెలియకుండా చేసి, ఎన్నో ప్రాణాలు గాలిలో కలిసిపోయిన పట్టించుకోకుండా వాళ్ళు కోరుకునే రాజ్యంకోసం... అడవిని,ఖనిజ సంపదలను ప్రకతినవనరులను వాళ్ళ హస్తగతం అయ్యేవరకు నరమేధం సాగిస్తు ఎన్ని ప్రాణాలు బలి అయినా మౌనం వహిస్తూ తాత్సారం చేస్తున్నయీ ప్రభుత్వాలు, ఈ లోగా ఎన్నోదారుణాలు జరిగినా వందల మంది ప్రాణాలు గాలిలో కలిసిపోయినా ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదు.79 రోజుల తర్వాత ఇంటర్నెట్ ను పునరుద్ధరించిన అనంతరం కొన్ని సంఘటనలకు సంబంధించిన వీడియోలు వెలుగు చూస్తే... అభివద్ధికి నోచుకోని ఏ రాజకీయ బలం లేని ఆ ఆదివాసి ఆడపిల్లు, స్త్రీల ను వేల మందిలో వివస్త్రలనుచేసి. ఊరేగించి..అత్యాచారం చేసి మారణాయుధాలతో హతమార్చడం ఎంత దారుణం.

- రామకృష్ణ
జేవీవీ రాష్ట్ర నాయకులు

బాధితులకు అండగా ప్రభుత్వాలుండాలి

- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. సాగర్



వనపర్తి : ప్రకృతి పరంగా సంభవించే విపత్తుల సందర్భంగా బాధితులను ఆదుకోవడానికి ప్రభుత్వాలు అండగా నిలబడాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాగర్ అన్నారు. తెలంగాణ రైతు సంఘం వనపర్తి జిల్లా కమిటీ సమావేశం సీఐటీయూ జిల్లా కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి టీ సాగర్ పాల్గొని మాట్లాడారు. తెలంగాణలోని 7, 8 జిల్లాల్లో వర్షాలు అధికంగా కురిసాయని తెలిపారు. వరి, పత్తి, మొక్కజొన్న సోయా లాంటి పంటలే కాకుండా కూరగాయ పంటలకూ నష్టం వాటిల్లిం దన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను, వరద బాధితులను ఆర్థికంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. జరిగిన నష్టాన్ని ప్రాథమికంగా అంచనా వేసేందుకు, కొంత సమయం పడుతుందని, దానితో సంబంధం లేకుండా జాతీయ విపత్తు నిధుల నుంచి వెంటనే ఆదుకోవాలని కోరారు. పంట నష్టం కింద ఎకరాకు రూ.20 వేలు, వాణిజ్య పంటలకు రూ. 40 వేలు, చనిపోయిన వారికి రూ.25 లక్షల చొప్పున పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రైతులకు పంట బీమా పథకాన్ని ప్రవేశపెట్టేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవ తీసుకోవాలని కోరారు. ఈ వర్షాలకు ఆదివాసీ గూడేల్లో ఈ 5 ప్రజలకు నిలువ నీడ లేకుండా పోయిందని, తిండి గింజలు సైతం వరద నీటిలో కోల్పోయారని తెలిపారు. అయినా ఇప్పటి వరకు వారికి అవసరమైన అందించడంలో ప్రభుత్వాలు నిత్యావసరాలను ఆ బాధ్యతారహితంగా ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బాల్ రెడ్డి, జిల్లా కార్యదర్శి పరమేశ్వర చారి, జిల్లా ఉపాధ్యక్షులు ఎం కృష్ణయ్య, సహాయ కార్యదర్శి వెంకటేష్ తదితరులు ఉన్నారు.

'సమాజానికి విద్యా వైద్య శాఖలు మూలాధారం'



వనపర్తి : ఉత్తమమైన పౌరులు, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి విద్యా, వైద్య శాఖలు మూలాధారమని జిల్లా పరిషత్ చైర్మన్ ఆర్.లోక్ నాథ్ రెడ్డి అన్నారు. మంగళవారం జడ్పి కార్యాలయంలో మొదటి రోజు జరిగిన 4వ స్థాయి సంఘ సమావేశానికి జడ్పి చైర్మన్ అధ్యక్షత వహించారు. 4వ స్థాయి సంఘ సమావేశంలో విద్యా వైద్యం పై జిల్లా అధికారుల నివేదిక పై సమావేశంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్య సామర్థ్యాలను వెలికి తీసే విధంగా ఉపాధ్యాయుల విద్యా బోధన ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని, విద్యాశాఖలో అలసత్వం పనికిరాదని సూచించారు. అలసత్వం వీడి విద్యార్థుల నైపుణ్య సామర్థ్యాలను వెలికి తీసే విధంగా బోధన ఉండాలని సూచించారు. ఇందుకు క్రమం తప్పకుండా క్షేత్రస్థాయిలో ఎంఈఓ లతో సమావేశాలు నిర్వహిస్తూ తగిన సూచనలు జారీ చేయాలని జిల్లా విద్యాధికారిని ఆదేశించారు. ప్రతినెల విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించాలన్నారు. ఉపాధ్యాయులు సామాజిక బాధ్యతలు తీసుకోవాలని, విద్యార్థుల తలిదండ్రులు, యువత బాధ్యతలను పెంచేవిధంగా చూడాలన్నారు. ప్రతి పాఠశాలలో చదువుతోపాటు క్రీడలు తప్పనిసరిగా నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి ఏదో ఒక క్రీడలో ఆటలు ఆడే విధంగా విద్యార్థులను ప్రోత్సహించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉంటుందన్నారు. పక్కనే జరిగిన 3వ స్థాయి సంఘ సమావేశానికి వైస్ చైర్మన్ వామన్ గౌడ్ అధ్యక్షత వహించారు. సమావేశంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ వామన్ గౌడ్ ,జిల్లా వ్యవసాయ అధికారి సుధాకర్,ఆత్మకూరు జడ్పీటీసీ ఆర్.శివరంజని, జడ్పి డిప్యూటీ సి.ఈ.ఓరామ మహేశ్ రెడ్డి, జిల్లా విద్యాధికారి గోవిందరాజులు, జిల్లా వ్యవసాయ అధికారి సుధాకర్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సురేష్, జిల్లా మార్కెట్ అధికారి సుబ్బారెడ్డిపాల్గొన్నారు.

ప్రత్తి పంట పరిశీలన

నవతెలంగాణ -రేవల్లి

ఉమ్మడి మండలం గోపాల్ పేట్, రేవల్లి మండల కేంద్రంలో మంగళవారం రోజున అగ్రికల్చర్ ఆఫీసర్ అనిల్ కుమార్ రేవల్లి గ్రామం మరియు కేశంపేట గ్రామాలలో ప్రతి పంటలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్తి పంట 30 నుండి 65 రోజుల దశలో ఉందన్నారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకి ప్రతి పంటలో నీరు నిలిచి మొక్కలకి గాలి మరియు పోషకాలు వేర్ల ద్వారా అందడం లేదు తద్వారా పచ్చ దోమ పెనుబంక మరియు తామర పురుగులు మొదలగునవి ఆకుల అడుగు బాగాన చేరి రసం పీల్చి పంటకి నష్టాన్ని కలిగిస్తున్నాయి చెప్పారు.రైతులు పత్తి చేనులోని వర్షపు నీటిని బయటకు తీసివేసి వర్షాలు తగ్గినప్పుడు గుంటక తో అంతర కృషి చేపట్టాలన్నారు. రైతులకు సలహాలు మరియు సూచనల కొరకు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించగలరని చెప్పారు.

(Order:5 rule:20 c.p.c)

మహారాజశ్రీ మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్, వనపర్తి

O.S.N.o 91 of 2021

Between:

కావాలి నూనే లక్ష్మి & ఇతరులు

......వాదులు

మరియు

కావాలి శ్రీనివాసులు & ఇతరులు

.......ప్రతివాదులు

To

D-1) కావాలి శ్రీనివాసులు S/o కావాలి కృష్ణయ్య,వయసు 40,వృత్తి గవర్నమెంట్ టీచర్,r/o వెల్టూరు గ్రామం. పెద్దమందడి మండలం, ప్రస్తుతం జిల్లా పరిషత్ హైస్కూల్లో వర్కింగ్,మదనపురం గ్రామం & మండలం.

D-2) కావాలి అరుణ D/o కావాలి కృష్ణయ్య,C/o కావాలి శ్రీనివాసులుS/o కావాలి కృష్ణయ్య,వయసు 38,వృత్తి; గృహిణి,r/oవెల్టూర్ గ్రామం,పెద్దమందడి మండలం, c/oకావాలి శ్రీనివాసులు s/o కావాలి కృష్ణయ్య,వయసు 40,వృత్తి గవర్నమెంట్ టీచర్,r/o వెల్టూర్ గ్రామం, పెద్ద మందడి మండలం,ప్రస్తుతం జిల్లా పరిషత్ హైస్కూల్లో వర్కింగ్, మదనపురం గ్రామం& మండలం

D-3) కావాలి అలివేల d/oకావాలి కృష్ణయ్య,c/o కావాలి శ్రీనివాసులు s/o కావాలి కృష్ణయ్య వయసు 36,వృత్తి;గృహిణి,r/oవెల్టూర్ గ్రామం, పెద్దమందడి మండలం,c/o కావాలి శ్రీనివాసులుs/o కావాలి కృష్ణయ్య, వయసు 40,వృత్తి గవర్నమెంట్ టీచర్,r/oవెల్టూర్ గ్రామం,పెద్దమం దడి మండలం,ప్రస్తుతం జిల్లా పరిషత్ హైస్కూల్లో వర్కింగ్,మదపురం గ్రామం& మండలం.

D-4)కావాలి భాగ్య d/o కావాలి కృష్ణయ్య,c/o కావాలి శ్రీనివాసులు s/o కావాలి కృష్ణయ్య,వయసు 35,వృత్తి; గృహిణి,r/oవెల్టూర్ గ్రామం, పెద్ద మందడి మండలం,c/o కావాలి శ్రీనివాసులుs/o కావాలి కృష్ణయ్య, వయసు 40,వృత్తి గవర్నమెంట్ టీచర్,r/o వెల్టూర్ గ్రామం,పెద్దమందడి మండలం,ప్రస్తుతం జిల్లా పరిషత్ హైస్కూల్లో వర్కింగ్,మధనపురం గ్రామం& మండలం.

D-9)కావాలి చెన్నమ్మ d/oకావాలి లక్ష్మయ్య,వయసు 33వృత్తి;వ్యవసాయం,r/o వెల్టూర్ గ్రామం,పెద్ద మందడి మండలం.

D-10) కావాలి వెంకటమ్మ d/o కావాలి లక్ష్మయ్య,వయసు 32,వృత్తి; వ్యవసాయం,r/oవెల్టూర్ గ్రామం,పెద్ద మం దడి మండలం.

D-14) కావాలి వెంకటమ్మ d/oకావాలి పెద్ద కిష్టన్న,వయసు 43,వృత్తి; గృహిణి,r/oవెల్టూరు గ్రామం,పెద్ద మందడి మండలం.

D-16) కావాలి చిట్టి d/oకావాలి పెద్ద కిష్టన్నవయస్సు 35,వృత్తి;గృహిణి,r/oవెల్టూరు గ్రామం,పెద్దమందడి మండలం.

D-17) కావాలి కల్పన d/oకావాలి పెద్దకిష్టన్న,వయసు 33,వృత్తి;గృహిణి,r/oవెల్టూరు గ్రామం,పెద్దమందడి మండలం.

D-29) కావాలి నూనే కొండన్న d/oకావాలి నూనే పెద్దనాగన్న,వయసు 38,వృత్తి;వ్యవసాయం,r/oవెల్టూరు గ్రామం,పెద్దమందడి మండలం.

ఇందుమూలముగా తెలియజేయటం ఏమనగా పై తెలి పిన వాదులు Suit for partition and separate of possession కొరకు పై తెలిపిన కోర్టు యందు మీపై కేసు వేసిఉన్నారు.ఇందులో మీకు కోర్టువారు పత్రికా ముఖముగా నోటీసు జారిచేసినారు.కావున మీరు తేది 08-08-2023నాడు పైతెలిపిన కోర్టునందు ఉదయం గం 10-30ని. హాజరై మీ జవాబు తెలుపగలరు.లేనిచో మీ పరోక్షంలో కేసు తీర్మానించబడును.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

ఇట్లు

పి.శ్రీరాంరావు,పి.మన్మోహన్ రావు,పి.వనజా దేవి,
టి.శిరిష్ చంద్ర ప్రసాద్,ఎస్.రమేష్,పి.రఘు వంశీ,
ఎ.భరత్ కుమార్,న్యాయవాదులు,వనపర్తి
సెల్ నెంబర్;9440465174,9396800343.

వనపర్తి అభివృద్ధి, అవినీతిపై చర్చకు సిద్ధమే : చిన్నారెడ్డి




వనపర్తి : వనపర్తి నియోజకవర్గంలో చేపట్టన అభివృద్ధితోపాటు అవినీతిపై తాను చర్చకు సిద్ధమేనంటూ మాజీ మంత్రి, ఏఐసీసీ కార్యదర్శి, రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ జిల్లెల చిన్నారెడ్డి సవాల్ విసిరారు. వనపర్తి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి మాట్లాడారు. ఈరోజు వనపర్తి జిల్లా కేంద్రంతో పాటు నియోజకవర్గంలో కొనసాగిన అభివృద్ధి కార్యక్రమాలపై మీరేం చేశారో మేమేం చేశారో చర్చకు సిద్ధమేనా అని చిన్నారెడ్డికి సవాల్ విసరడం కాదని, అభివృద్ధితోపాటు అవినీతిపై కూడా చర్చకు సిద్ధం కావాలని చిన్నారెడ్డి ప్రతి సవాల్ విసిరారు. ఒకరితో వేలెత్తి చూయించుకునేలా తాను అభివృద్ధి చేయలేదని, ఉమ్మడి రాష్ట్రం ప్రత్యేక తెలంగాణ లోను నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేశానని చిన్నారెడ్డి చెప్పారు. పెబ్బేరు మండలంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. నేషనల్ ఆఫ్ ఇండియా నుంచి తీసుకొచ్చిన టూరిజం గెస్ట్ హౌస్ ను అభివృద్ధి చేయలేక శిథిలావస్థకు చేర్చారని ఈ సందర్భంగా దుయ్యబట్టారు. రంగసముద్రం రిజర్వాయర్ ను కాంగ్రెస్ హయాంలో కాకుండా నువ్వేమైనా కట్టావా అని ప్రశ్నించారు. డిగ్రీ కాలేజ్, మోడల్ స్కూలు ఉమెన్ కాలేజీ వంటివి ఎన్నో యూనివర్సిటీ లెవల్లో బిల్డింగ్ ప్రారంభించామన్నారు. తాను ఎమ్మెల్యేగా మంత్రిగా ఉన్నప్పుడే వనపర్తి నియోజకవర్గానికి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను తీసుకొచ్చానన్నారు. బాలికల జూనియర్ కళాశాలకు, డిగ్రీ కళాశాలకు బిల్డింగ్ తాను తెచ్చినవే నన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్ మైనార్టీ రాష్ట్ర నాయకులు కమ్మర్ మియా మత్స్యకార సంఘం జిల్లా అధ్యక్షులు నందిమల్ల యాదయ్య ,మాజీ ఉప సర్పంచ్ చీర్ల జనార్ధన్ ,కౌన్సిలర్ సుమిత్ర, యాదవ్, కౌన్సిలర్ జయసుధ ,మధు ,మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు ,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కొంకి వెంకటేష్, మైనార్టీ జిల్లా అధ్యక్షులు సమద్ మియా, వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్వెంకటేష్ ,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు దివాకర్ యాదవ్, వనపర్తి పట్టణ ఓబీసీ అధ్యక్షులు బొంబాయి ,మన్నెంకొండ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు జానకి రాములు, ఎన్ఎస్యు ఐ జిల్లా అధ్యక్షులు రోహిత్, వనపర్తి మండల్ అధ్యక్షులు సర్పంచ్ వెంకట్ ,నారాయణ పాండురావు ,పెద్దమందడి మండల అధ్యక్షులు పెంటన్న ,వీపనగండ్ల మండల అధ్యక్షులు వీరన్న పానగల్ మండల అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి ,భాస్కర్, మెంటపల్లి రాములు వెంకటేశ్వర్ రెడ్డి ,గోపాల్పేట మండల ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్ రెడ్డి, వనపర్తి పట్టణ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నరసింహ, పాల్గొన్నారు.

నవతెలంగాణ

నాగర్‌కర్నూల్

3

బుధవారం 02 ఆగస్టు 2023



'పాత్రికేయులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి'

ఉప్పునుంతల : మండల పాత్రికేయులు తహసీల్దార్‌ను మంగళవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఎన్నో ఏండ్ల నుండి పాత్రికేయులుగా పనిచేస్తూ, తెలంగాణ ఉద్యమ సమయంలో మావంతుగా ఉద్యమాని ప్రజల ముందుకు తీసుకుపోయి పెద్దమొత్తములో పనిచేశామని పాత్రికేయులు తెలిపారు. తహసీల్దార్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తామని, ఈ విషయానికి సంబంధిత అధికారులకు చెప్పి స్థలాలు ఇప్పించే విధంగా చూస్తామన్నారు. కార్యక్రమంలో పాత్రికేయులు శర్మ, శ్రీనివాస్ రెడ్డి, కర్ణాకర్, బాలింగం, తిరుపతయ్య ఉన్నారు.

ఆర్‌డీఓ ఆఫీస్‌కు తరలిన ఆర్యవైశులు

వెల్దండ : వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ కల్వకుర్తి పట్టణంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మంగళవారం చేపట్టిన కార్యక్రమానికి వెల్దండ నుండి బైక్ ర్యాలీ నిర్వహించి కల్వకుర్తికి తరలివెళ్లారు. అంతకుముందు సంఘం నాయకులు మాట్లాడుతూ 2018లో రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చినా, నేటికీ వైశ్య కార్పొరేషన్ అమలు చేయలేదని, వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పు ఆంజనేయులు, జిల్లా ప్రచార కార్యదర్శి మిరియాల రాజయ్య, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి పూరి రమేష్, నాయకులు పూరి వజ్రలింగం, జూలూరు కుమార్‌స్వామి, పూరి శివ, ఆలంపల్లి కృష్ణ, జగదీశ్వర్, తిరుపతయ్య, రాఘవేందర్, అనిల్, బికమండ్ల శ్రీను, సంతోష్, రాజు, సైదులు, సంతోష్ ఆర్యవైశ్యులు ఉన్నారు.

హోమియోపతి మందులు పంపిణీ



ఉప్పునుంతల : మండల కేంద్రం లో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హోమియోపతి మందులు అందుబాటులో ఉన్నా యని, మండల ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని వైద్యాధికా రిణి డాక్టర్ శివలీల సూచించారు. మంగళ వారం మండల కేంద్రమైన ఉప్పునుంతల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వాతావ రణ మార్పులను బట్టి వచ్చే రోగులకు హోమియోపతి మందులు అందుబాటు లో ఉన్నాయన్నారు. దీర్ఘకాలిక రోగులకు హోమియో మందులు అందుబాటులో ఉన్నాయని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో హోమియోపతి వైద్యాధికారిణి డాక్టర్ శివలీల, డాక్టర్ స్వప్న, ఫార్మాసిస్ట్ శ్రీనివాసులు, ల్యాబ్ టెక్నీషియన్ మల్లేష్, ఆయుష్ విభాగం నజీర్, తాంద్ర తిర్పతయ్య, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సీఐకి ముదిరాజ్ సంఘం నాయకులు సన్మానం

వెల్దండ : మండల ముదిరాజ్ సంఘం, బీఆర్ఎస్ నాయకులు రవిందర్ రావు ఆధర్యంలో మంగళవారం వెల్దండ సీఐ సోమ నర్సయ్యను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బాధపల్లి మల్లేష్, సంఘం సీనియర్ నాయకులు కృష్ణ, మండల యూత్ అధ్యక్షులు బొక్కల శ్రీనివాస్, మండల కోశాధికారి గొడుగు చంద్రయ్య, మత్స్యకార సొసైటీ కార్యదర్శి దేవేందర్, మండల నాయకులు రంగరాతి శ్రీశైలం, బొక్కల శేఖర్, సడెమోని గోపాల్, మారపల్లి శ్రీను, మాసుల మల్లేష్, ఆశన్న, కాళ్ల దేవేందర్, బొక్కల రమేష్, మిరియాల శీను పాల్గొన్నారు.

నాగర్‌కర్నూల్ ఆర్డీవోగా కుంచాల వెంకట్‌రెడ్డి

కందనూలు : నాగర్‌కర్నూల్ ఆర్డీఓగా కంచాల వెంకట్‌రెడ్డి మంగళవారం కలెక్టర్‌ను కలిసి బాధ్యతలు చేపట్టారు. కార్యాలయ ఏవో ముజఫర్‌అలీ, ఆర్డీవో కార్యాలయ సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్ అర్బన్ డెవలప్మెంట్‌లో పనిచేస్తున్న కుంచాల వెంకటరెడ్డి పదోన్నతిపై నాగర్‌కర్నూల్ ఆర్డీవోగా బదిలీపై వచ్చారు. అనంతరం ఆయన కలెక్టర్ ఉదయ్‌కుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేశారు. నియోజకవర్గరిటర్నింగ్ అధికారిగా విధులను సమర్ధవంతంగా నిర్వహిస్తానని ఆయన తెలిపారు.

'గాలికుంటు నివారణకు టీకాలు తప్పనిసరి'



వెల్దండ : పశువులలో వచ్చే గాలికుంటు వ్యాధి నివారణకు ప్రభుత్వ పశు వైద్యశాఖ అందించే గాలికుంటు టీకాలు తప్పనిసరిగా రైతులు తమ పశువులకు వేయించాలని శ్యాంసుందర్ అన్నారు. మండల పరిధిలోని అజిలాపూర్ గ్రామం లో మంగళవారం పశువైద్య శాఖ ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు టీకాల ను, ముద్ద చర్మ వ్యాధి నివారణకు టీకాలు అందించారు. రైతులు తమ పశువు లకు వైద్యశాఖ ద్వారా అందించే టీకాలు వేయించుకోవాలన్నారు. లేని పక్షంలో వర్షాకాలంలో పశువులు రోగాల బారిన పడే అవకాశం ఉందన్నారు. కార్యక్ర మంలో సర్పంచ్ కాలే లక్ష్మమ్మ వెంకటేష్, ఎంపీటీసీ లక్ష్మమ్మ మల్లేష్, రైతులు, పశువైద్య సిబ్బంది నరేష్‌రెడ్డి, మోగులయ్య, నర్సింహ పాల్గొన్నారు.

కొల్లాపూర్ రూరల్ : పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మూగ జీవాలకు గాలికుంటు వ్యాధి సోకకుండా కొల్లాపూర్ మున్సిపాలిటీ 10వ వార్డులో మంగళవారం చెరువు నర్సయ్య మూగ జీవాలకు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో టీకాలు వేశారు. కార్యక్రమంలో 10వ వార్డ్ కౌన్సిలర్ షేక్ రహీం పాష, పశుసంవర్ధక శాఖ సిబ్బంది గోపాల మిత్రులు ఖదీర్ పాష, బస్వరాజు, చైతన్య పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఐక్యత పరామర్శ



వెల్దండ : మండల పరిధిలోని చౌదర్‌పల్లి గ్రామానికి చెందిన దువ్వాసి సాలమ్మ మంగళవారం మృతి చెందింది. మృతురాలి కుటుంబాని ఐక్యత ఫౌండేషన్ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు పరామర్శించి ఓదార్చారు. అనంతరం నాయ కులు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి సమకూర్చిన రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో వార్డు మెంబర్లు ఒగ్గు కొండల్, ఒగ్గు బలరాం, దువాసి శ్రీశైలం, యువకులు దొబ్బల మహేష్, దొబ్బల మురళి, కొప్పు భరత్, ఒగ్గు మల్లయ్య, స్వామి యాదవ్, కొండల్ యాదవ్, సురేష్‌రెడ్డి, రమేష్ గౌడ్, గొడుగు మల్లయ్య పాల్గొన్నారు.

ఇంటింటికి టీడీపీ ప్రచారం

కోడేరు : మండల పరిధిలోని కోండ్రావుపల్లి గ్రామంలో తెలుగు దేశం పార్టీ ఇంచార్జీ డాక్టర్ పగిడాల శ్రీనివాసులు ఆధ్వర్యంలో తెలుగు దేశం పార్టీ ప్రజల కోసం ప్రగతి కోసం ఇంటింటి ప్రచారంలో భాగంగా కరపత్రాలను అందిస్తూ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే ఎన్నికలో పగిడాల శ్రీనివాసులు గెలుపుతోనే కొల్లాపూర్ అభివృద్ధి జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పొట్టినేని గోపాలకృష్ణ నాయుడు, టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.సుధాకర్, కొల్లాపూర్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఉడత రామస్వామి యాదవ్, నాగర్‌కర్నూల్ పార్లమెంటు ఉపాధ్యక్షులు ఒర్సు రామకృష్ణ, కోడేర్ మండల అధ్యక్షుడు, గ్రామంలోని నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్డీవోను కలిసిన ఎమ్మెల్యే అనుచరులు

కొల్లాపూర్ రూరల్ : కొల్లాపూర్‌కు నూతన ఆర్డీవోగా నియమితులైన పి.నాగరాజును కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి అనుచరులు, బీఆర్ఎస్ నాయకులు మంగళవారం ఆర్డీవో కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి అభినందించారు. రెవెన్యూ శాఖకు ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని వారు అభిలాషించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నార్లాపూర్ ఎంపీటీసీ పాండునాయక్, నార్లాపూర్ గ్రామ బీఆర్ఎస్ నాయకులు మన్నేమోని వెంకటయ్య, మాజీ సర్పంచ్ నిరంజన్‌నాయక్, వార్డు మెంబర్ స్వామి, కురుమయ్య పాల్గొన్నారు.

వికలాంగులకు రిజర్వేషన్ అమలు పట్ల హర్షం

కందనూలు : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సొంతఇల్లు లేనటువంటి నిరుపేదలకు ఇల్లు నిర్మించుకోవడానికి ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకంలో వికలాంగులకు రిజర్వేషన్ అమలు చేయాలని జీవో నెంబర్ 33 విడుదల చేయడం పట్ల వికలాంగుల హక్కుల జాతీయ వేదిక నాగర్‌కర్నూలు జిల్లా కమిటీ హర్షం ప్రకటిస్తుంది. తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ విడుదల చేసిన జీవో నెంబర్ 25లో వికలాంగులకు ఎలాంటి రిజర్వేషన్స్ ప్రకటించలేదు. ఈ జీవోను సవరించి వికలాంగులకు 5శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు వినతిపత్రం ఇచ్చారు. జిల్లాల్లో కలెక్టర్లకు వినతి పత్రాలు ఇచ్చారు. పోరాటాల ఫలితంగానే రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చింది. మంత్రి మంగళవారం సానుకూలంగా స్పందించి ప్రభుత్వం విడుదలచిన జీవో నెంబర్ 25కు అమెండ్మెంట్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జివో నెంబర్ 33ను జారీ చేశారు. ఈ జీవో ప్రకారం లబ్ధిదారుల ఎంపికలో వికలాంగులకు 5శాతం కేటాయిస్తామని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. జీవో పేర్కొన్న విధంగా లబ్ధిదారులు ఎంపికలో 5శాతం వికలాంగులకు కేటాయించే విధంగా జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని, లేనియెడల ఉద్యమం చేస్తామని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక నాగర్‌కర్నూలు కమిటీ హెచ్చరిస్తుంది.

బీఆర్ఎస్‌లోకి కొనసాగుతున్న వలసలు

నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి కొల్లాపూర్ నియోజక వర్గంలో చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై కొల్లాపూర్ మున్సిపాలిటి 10వ వార్డుకు చెందిన మాజీ మంత్రి అనుచరులు మంగళవారం ఎమ్మెల్యే గారి అధ్వ ర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే వారికి బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీ లోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలో చేరిన వారికి అన్ని విధాలా అండగా ఉంటామన్నారు. కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా కంటికి రెప్పలా కాపాడుకుంటామని ఎమ్మెల్యే అన్నారు. కొల్లాపూర్ ప్రాంత అభివృద్దే మన అందరి ధ్యేయమని, అందరం కలిసికట్టుగా బీఆర్ఎస్ కోసం పనిచేయాలన్నారు. గౌరవ సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ సహకారంతో భవిష్యత్తులో కొల్లాపూర్ నియోజక వర్గంను, కొల్లాపూర్ మున్సిపాలిటిని అభివృద్ధిలో మరింత ముందుకు తీసుకుపో దామన్నారు.



ఎన్నికల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు : కలెక్టర్

నవతెలంగాణ-కందనూలు

జిల్లాలో త్వరలో జరుగనున్న మూడు అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన ఈవీఎంల డిస్ట్రిబ్యూషన్, రిసీవింగ్ పాయింట్, ఈవీఎంల ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సంబంధించిన ముందస్తు ఏర్పాట్ల కోసం స్థల పరిశీలనను మంగళవారం జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ జిల్లా కేంద్రంలోని నెల్లికొండ మార్కెట్ యార్డ్‌ను పరిశీలించారు. జిల్లాలోని నాగర్‌కర్నూల్, అచ్చంపేట, కొల్లాపూర్ మూడు నియోజకవర్గాలకు సంబంధించిన 792 పోలింగ్ కేంద్రాలకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ యంత్రాలు ఎన్నికల సామాగ్రి పంపిణీ, ఈవీఎంల రిసీవింగ్, భద్రత తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించారు. ఈవీఎంల ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సంబంధించిన భవనాలను కలెక్టర్ పరిశీలించారు. అందుకు కావలసిన ఏర్పాట్లను తదితర అంశాల ముందస్తు ఏర్పాట్లపై అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గత అసెంబ్లీలో ఎన్నికల్లో నిర్వహించిన ఏర్పాట్లపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో రానున్న అసెంబ్లీ ఎన్నికలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీ ఏర్పాటు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా ఎలక్ట్రిసిటీ భద్రతా తదితర అంశాలపై కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రస్తుతం మార్కెట్ యార్డ్‌లో ఉన్న గన్ని బ్యాగులు, మార్కెటింగ్ శాఖ పరికరాలు, వరి ధాన్యాన్ని జిల్లాలోని ఇతర మార్కెట్ యార్డ్ గోదాములకు తరలించాలని జిల్లా మార్కెట్ అధికారిని బాలమణిని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల కుమార్ దీపక్, రెవిన్యూ అదనపు కలెక్టర్ సీతారామారావు, నాగర్‌కర్నూల్ నూతన ఆర్డీవో వెంకటరెడ్డి, మార్కెటింగ్ అధికారిని బాలామణి, ఇంచార్జ్ సివిల్ సప్లై అధికారి స్వామికుమార్, డీఎం సివిల్ సప్లై బాలరాజ్, ఎలక్షన్స్ సూపరిండెంట్ జాకీర్ అలీ, ఎన్నికల డీటీలు సుదర్శన్ రెడ్డి, కిరణ్ ఉన్నారు.



కేసీఆర్ ప్రకటించిన రుణమాఫీ చేయాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ

నవతెలంగాణ-అచ్చంపేట



తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు బ్యాంకులలో రుణాలు తీసుకున్న రైతాంగానికి లక్ష రూపాయలు మాఫీ చేస్తానన్న సంగతి ఏమైందని, రుణమాఫీని అమలు చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా సీపీఐ(ఎం) జిల్లా విస్తృతస్థాయి సమావేశం పట్టణంలోని ప్రెస్‌క్లబ్ భవనంలో దేశనాయక్ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం ఎన్నికల్లో రైతులకు రూ.లక్ష రుణమాఫీ చేస్తానన్న మాట ఇచ్చిన వాగ్దానాన్ని రాష్ట్ర ముఖ్య మంత్రి మర్చిపోయాడా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా రైతాంగం పంటలు పండగ భారీ వర్షాలతో నష్టపోయి దివాలా తీస్తూ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇట్లాంటి విపత్కార సమయంలో రైతులకు లక్ష రూపాయలు రుణమాఫీ చేసి ఆదుకోవాలని అన్నారు. దేశంలో నరేంద్ర మోడీ అధికారంలో ఉంటూ రైతులకు ఇచ్చే ఎరువుల ధరలను విపరీతంగా పెంచుతూ రైతుల నడ్డి విరుస్తున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. ఇట్లాంటి సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి బాసటగా నిలవాలని కోరారు. దేశవ్యాప్తంగా రైతాంగానికి ఇస్తున్న పీఎం కిసాన్ సమ్మన్ రూ.20వేలు ఇవ్వడం రైతులకు ఆదుకునే విధంగా లేదని, సంవత్సరానికి రెండు దఫాలుగా రూ.6వేల చొప్పున రూ.18వేల చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతాంగానికి దేశవ్యాప్తంగా పంట భీమా కార్పొరేటీకరణ కంపెనీలకు మేలు చేకూర్చే విధంగా ఉందని, అది రైతాంగానికి మేలు అయ్యే విధంగా మార్పులు చేయాలని సౌకర్యాన్ని కల్పించాలన్నారు. దేశవ్యాప్తంగా రైతాంగానికి ఉన్న అన్ని రకాల అప్పులను మాఫీ చేయాలని, రైతులకు ఆయా పంటలకు మద్దతు నిర్ణయించి, కేంద్రంలో చట్టం చేయాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతాంగానికి లక్ష రూపాయలు మాఫీ చేయకపోవడంతో బ్యాంకుల ద్వారా పంట రుణాలు ఇవ్వట్లేదన్నారు. ఈ రకంగా ప్రైవేటు వ్యాపారస్తులతో అధిక వడ్డీలకు అప్పులు తెచ్చుకొని నష్టపోతున్నారన్నారు. కాబట్టి వెంటనే లక్ష రుణమాఫీ చేసి వానకాలం సీజన్‌లో, రబీ సీజన్‌లో రైతాంగానికి కొత్త పంట రుణాలు అందించాలని రిజర్వ్ బ్యాంక్ సూచన ప్రకారం స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ అమలు చేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు, కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.శ్రీనివాసులు, కందికొండ గీత, చింత ఆంజనేయులు, బి.ఆంజనేయులు, జిల్లా కమిటీ సభ్యులు శంకర్‌నాయక్, శివ వర్మ, శ్రీనివాసులు, అశోక్, మల్లయ్య, నిర్మల, బాలస్వామి, కాశన్న పాల్గొన్నారు.

నియోజకవర్గనికి మరోసారి సీఎం వరాలజల్లు : ఎమ్మెల్యే

నవతెలంగాణ-కందనూలు

నాగర్‌కర్నూల్ నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించి సీఎం కేసీఆర్ సహకారంతో మరో 60కోట్ల 65లక్షల నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలోని పలు అభివృద్ధి కార్యక్రమాల కోసం తన సిఫార్సు మేరకు ప్రత్యేక అభివృద్ధి నిధుల నుంచి రూ.60కోట్ల 65లక్షల నిధులు మంజూరు అయ్యాయని ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు, సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు, ఇతర అభివృద్ధి కార్యక్రమాల కోసం రూ.30కోట్లు, పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ విస్తరణ పనుల కోసం రూ.25కోట్లు, పట్టణంలో సైన్స్ సెంటర్ నిర్మాణానికి రూ.1కోటి, పట్టణంలో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ వెజిటేబుల్ మార్కెట్ ఆదనపు పనుల కోసం రూ.4కోట్లు మంజూరు చేశారన్నారు. నాగర్‌కర్నూల్ మండలంలోని గుడిపల్లీ గ్రామంలో ప్రధాన రహదారి పక్కన డ్రైనేజ్ నిర్మాణానికి రూ.65లక్షలు మంజూరు చేశారన్నారు. గత వారంలో సీఎంను మరోసారి ప్రత్యే కంగా కలిసి విన్న వించడంతో వెంటనే స్పందించిన సీఎం రూ.60 కోట్ల 65లక్షల నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశార న్నారు. అడిగిన వెంటనే మొదటి విడత రూ.50కోట్ల 40 లక్షల నిధులు, రెండో విడత రూ.55కోట్ల నిధులు, మళ్ళీ మంగళ వారం రూ.60కోట్ల 65లక్షల మొత్తం రూ.166కోట్ల 5లక్షల నిధులు మంజూరు చేసినందుకు నియోజకవర్గ ప్రజల తరపున సీఎం కేసీఆర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



'ఆర్టీసీ కార్మికుల విలీనం గొప్ప నిర్ణయం'





కల్వకుర్తి : ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేయడానికి మంత్రివర్గ సమావేశంలో సీఎం కేసీఆర్ నిర్ణయించడం గొప్ప విషయం అని ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 42వేల మంది ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేసి పే-స్కేల్ వర్తింపచేయడానికి సీఎం కేసీఆర్ నిర్ణయించడం పట్ల కార్మికులు ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. అదేవిధంగా హైదరాబాద్ నగర శివారు ప్రాంతాలకు దాదాపు 69వేల కోట్లతో మెట్రో రైల్ విస్తరించేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయం తీసుకోవడం వల్ల పరిసర ప్రాంతాల ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడుతుందన్నారు. కందుకూరు, షాద్‌నగర్ తదితర ప్రాంతాలకు మెట్రో రైల్ విస్తరించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన అన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో పురోగతి సాధించిందని చెప్పారు.

అచంపేట్ రూరల్ : ఆర్టీసీ కార్మికుల గుండెల్లో సీఎం కేసీఆర్ గూడు కట్టుకున్నారని, తెలంగాణ ఉద్యమంలో ఆర్టీసీ పాత్ర మరువలేనిదని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు అన్నారు. ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేసిన సందర్భంగా మంగళవారం పట్టణంలోని ఆర్టీసీ డిపోలో సీఎం కేసీఆర్, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చిత్రపటాలకు ఆర్టీసీ కార్మికులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తూ తీసుకున్న నిర్ణయానికి 43,373 మంది ఆర్టీసీ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారని టీఎస్ ఆర్టీసీని విలీనం చేస్తూ సీఎం కేసీఆర్ ప్రకటించడంతో ఆర్టీసీ కుటుంబ సభ్యులు ఆనందంలో మునిగిపోయరన్నారు. ఆర్టీసి డిపో ముందు బాణాసంచా పేల్చి స్వీట్లు పంచుకుని సంబరాలు చేసుకున్నారు. అనంతరం ఆర్టీసీ డిపో నుండి పోలిశెట్టి పల్లి గేట్ వరకు ఆర్టీసీ కార్మికులు, ఉద్యోగులతో కలిసి ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేశారు. అక్కడి నుండి ఆర్టీసీ బస్సులో తిరుగు ప్రయాణం చేస్తూ అంబేద్కర్ కూడలి వద్దకు చేరుకుని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి ఆర్టీసీ కార్మికులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరసింహ గౌడ్, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు మనోహర్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అరుణ, మండల అధ్యక్షులు పర్వతాల ముదిరాజ్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ శైలజ విష్ణువర్ధన్‌రెడ్డి, నాయకులు రాజేశ్వర్ రెడ్డి, అమీనుద్దీన్, గోపాల్ నాయక్, పులీజాల రమేష్, బండపల్లి వెంకటయ్య ఆర్టీసీ కార్మికులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

కందనూలు : టీఎస్ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసిన శుభసందర్భంలో సీఎం కేసీఆర్ చిత్ర పటానికి నాగర్‌కర్నూల్ డిపో మేనేజర్ టి.దేవరాజు ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్ డిపో ఉద్యోగులు సూపర్వైజర్లు గ్యారేజ్ సిబ్బంది అందరూ పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తూ కేసీఆర్ తీసుకున్న నిర్ణయం ఆర్టీసీ ఉద్యోగుల కుటుంబాలలో సంతోషాన్ని నింపిందని సర్వదా ఆర్టీసీ ఉద్యోగులు అతనికి రుణపడి ఉంటామని తెలిపారు. దాంతోపాటు ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనం కొరకు పోరాటం చేసి అమరులైన కుటుంబాలను కూడా ప్రభుత్వము తగు రీతిలో ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్, ట్రాఫిక్ ఇంచార్జ్, ఏడీసీ కంట్రోలర్లు, డిపోలోని ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

'జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి'



నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ మండల కేంద్రంలోని ఆర్డిఓ కార్యాలయం ముందు గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె మండల నాయ కులు బాలస్వామి ఆధ్వర్యంలో మంగళవారంతో 27వ రోజు కు చేరింది. కార్మికులు ర్యాలీగా వెళ్లి మహాత్మాగాంధీ విగ్రహా నికి వినతి పత్రాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.మల్లేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో గ్రామపంచా యతీ కార్మికులు 27రోజులుగా సమ్మె చేస్తుంటే ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. నిన్న నిర్వహించిన మంత్రి మండ లిలో గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల మీద ఏమైనా ప్రకటన ఇస్తారేమో అని రాష్ట్ర వ్యాప్తంగా కార్మికులందరూ ఎంతో ఆశతో ఎదురు చూశారన్నారు. గతంలో ముఖ్య మంత్రి గ్రామపంచాయతీ కార్మికులకు పీఆర్‌సీ తరహా వేతనాలు పెంచుతానని హామీ ఇచ్చి ఇప్పటివరకు గ్రామ పంచాయతీ కార్మికులకు ఎలాంటి ప్రకటన ఇవ్వకుండా మేడే సందర్భంగా వేయి రూపాయల జీతాన్ని పెంచుతూ దశాబ్ది ఉత్సవాల్లో శాలువాతో సన్మానించి కనీస వేతనం అమలు చేయకుండా కార్మికులను మోసం చేశారన్నారు. గ్రామాలలో పనిచేస్తున్న కార్మికులకు సన్మానాలు కాకుండా కడుపునిండా అన్నం పెట్టి కార్మికులను ఆదుకోమని కార్మికు లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మొండి వైఖరి మానుకొని కార్మికులను ఆదుకోవాలని, లేనియెడల సమ్మెను రాష్ట్ర వ్యాప్తంగా ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రేపు జరగబోయే అసెంబ్లీ సమావేశంలో గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల మీద చర్చించి కార్మికుల కనీస వేతన అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించి గ్రామపంచాయతీతో సంబంధం లేకుండా వేతనాలను ప్రభుత్వమే నేరుగా ప్రత్యేక బడ్జెట్‌ను విడుదల చేయాలని ఆయన కోరారు. లేని ఎడల అసెంబ్లీ ముట్టడించి కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు సమ్మెను విరమించ బోమని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల నాయకులు మహబూబ్, సత్యం, వెంకటేష్, నర సింహ, మధు, శంకరయ్య, సాయిరాం, పరమేష్, ఆనంద్, కురుమయ్య, వెంకటయ్య, చంద్రమ్మ, లక్ష్మి, బాలస్వామి, జిల్లా సహాయ కార్యదర్శి కురుమయ్య పాల్గొన్నారు.

కందనూలు : నాగర్‌కర్నూల్ మండల కేంద్రంలో గ్రామపంచాయితీ కార్మికులు 27వ రోజు చేస్తున్న నిరవధిక సమ్మెకు బహుజన ముక్తి పార్టీ నుండి సంపూర్ణ మద్దతూ తెలిపారు. ఈ సందర్భంగా బీఎంపీ పార్లమెంట్ ఇంచార్జ్ గడ్డం విజయ్, నియోజకవర్గ ఇంఛార్జ్ నరిగె నరేందర్ మాట్లాడారు. గ్రామపంచాయితీ కార్మికులు 27 రోజులుగా దీక్షలు చేస్తున్న ముఖ్యమంత్రికి చీమకుట్టినట్లు కూడా లేద న్నారు. వెంటనే వీళ్ళ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించ కుంటే అసెంబ్లీని ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఎంపీ మహిళా జిల్లా ఇంచార్జ్ ఇటిక్యాల రాణి, రాష్ట్రీయ మూల నివాసి సంఘ్ జిల్లా కన్వీనర్ ఆది రాల వెంకటయ్య, భారత్ ముక్తి మోర్చా నియోజకవర్గ నాయకులు కల్మూరు శేఖర్, గ్రామపంచాయితీ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

తిమ్మాజిపేట : తమను పర్మినెంట్ చేసి వేతనాలు పెంచాలని గ్రామపంచాయతీ కార్మికులు 27వ రోజు ఒంటి కాలిపై నిరసన వ్యక్తం చేశారు. తిమ్మాజిపేట మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు గత 27 రోజులుగా నిరవధిక సమ్మె నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పలు వురు మాట్లాడారు. కార్యక్రమంలో యూనియన్ మండల నాయకులు రమేష్, వెంకటయ్య, సూర్యం, బాలరాజు, సురేందర్, మల్లికార్జున్, కృష్ణయ్య, రమేష్ ఉన్నారు.

వెల్దండ : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కార్మికులు నిర్వహిస్తున్న దీక్షలలో భాగంగా మంగళవారం బతుకమ్మ ఆడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా శ్రీశైలం-హైదరాబాద్ జాతీయ రహదారి పై





అంబేద్కర్ విగ్రహం వద్ద గ్రామపంచాయతీ కార్మికులు బతుకమ్మ ఆటలాడి ప్రభుత్వం వెంటనే కార్మికుల న్యాయ మైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో కార్మికులు మురళి, యాదయ్య, లక్ష్మీనారాయణ, విమల్, రాజు, రాజేష్, నీలమ్మ యాదమ్మ ఉన్నారు.

పెద్దకొత్తపల్లి : మండల పరిధిలో జూలై 6 నుంచి గ్రామ పంచాయతీ కార్మికులు తమ సమస్యలు ప్రభుత్వం తమ సమస్యను పరిష్కరించాలంటూ చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారం నాటికి 27వ రోజుకు చేరింది. ప్రభుత్వం శాంతియుతంగా తమ సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న సమ్మెను పట్టించుకోకపోవడంతో మండలంలోని గ్రామపం చాయతీ కార్మికులు వినూత్న రీతిలో గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ఉన్న బొడ్రాయికి పూజలు చేసి బోనా లతో గ్రామపంచాయతీ నుండి ర్యాలీగా అంబేద్కర్ చౌరస్తా వరకు నినాదాలు ఇస్తూ బోనాలు ఎత్తుకొని పోతురాజుల విన్యాసాలతో నిరసన తెలిపారు. కార్యక్రమంలో మండల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఇంద్రకంటి బాలస్వామి, కార్యదర్శి చంద్రయ్య, ఉపాధ్యక్షులు సిద్దయ్య, గ్రామపంచాయతీ కార్మికులు మదిలేటి, రవి, రాఘవేందర్, ఏ.మల్లేష్, కే.రాములు, వి.రాజు, పరశురాములు, కాసిం, ఎస్.రాములు, ఆనంద్, వెంకటయ్య, సాతాపూర్ లక్ష్మయ్య, ఎల్లమ్మ, గౌరమ్మ, చేన్నమ్మ, చంద్రకళ, బాలమ్మ, గోవిందమ్మ, జంపులు, నిరంజనమ్మ, గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

వంగూర్ : మండల కేంద్రములో గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆ సంఘం అధ్యక్షులు మోగులాలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో జనార్దన్, బాల నారాయణ, లక్ష్మయ్య, రేణుక, రాఘవేందర్ పాల్గొన్నారు.

కల్వకుర్తి : గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతన చట్టం అమలు చేయాలని సిఐటియు మండల నాయకులు శంకర్ డిమాండ్ చేశారు. పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె మంగళవారం నాటికి 27వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు చంద్రయ్య, హుస్సేన్, బాలయ్య కృష్ణయ్య, పరుశరాములు, బాలమైసమ్మ పాల్గొన్నారు.

తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం



నవతెలంగాణ-అచ్చంపేట

బిడ్డ పుట్టిన మొదటి గంటలోనే తల్లిపాలు ఇవ్వాలని అచ్చంపేట ప్రాజెక్ట్ సీడీపీఓ దమయంతి అన్నారు. మంగళవారం ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా హాజీపూర్ సెక్టర్‌లోని బోల్గేట్‌పల్లి, సిద్దాపూర్ అంగన్వాడి సెంటర్లల్లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. గర్భవతులు, బాలింతలను ఉద్దేశించి ఆమె మాట్లాడారు తల్లిపాల గురించి అవగాహన కల్పించారు. శిశువులకు తల్లి పాలు ఆరు నెలల వరకు ఇవ్వాలని సూచించారు. పాలలో వ్యాధి నిరోధక శక్తి ఉంటుంది. ఆరు నెలలు నిండిన తర్వాత అనుబంధ పోషకాహారము మొదలు పెట్టాలని రెండు సంవత్సరాల వరకు తల్లిపాలు కొనసాగించాలని తల్లులకు సూచించారు. కార్యక్రమంలో సూపర్వైజర్స్ రాజేంద్ర, రాధిక, పోషణ అభియాన్ ప్రదీప్, పంచాయతీ సెక్రటరీ, అంగన్వాడి టీచర్లు, గ్రామస్తులు, తల్లులు ఉన్నారు.

వెల్దండ : అప్పుడే పుట్టిన బిడ్డకు తన తల్లి వద్ద తప్పనిసరిగా ముర్రపాలు తాపించాలని ఐసీడీఎస్ సూపర్వైజర్ శ్రీమతమ్మ అన్నారు. మంగళవారం వెల్దండ మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రం-3లో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. నిజంగా ప్రభుత్వం ద్వారా వచ్చిన పౌష్టికాహారాన్ని బాలింతలకు అందజేశారు. ముర్రపాలు తాగించడం వల్ల పిల్లలు రోగ నిరోధక శక్తి పెరుగుతుందని సూపర్వైజర్ సూచించారు. ప్రతి ఒక్కరూ నిర్లక్ష్యం చేయకుండా తప్పనిసరిగా ముర్రపాలు తాగించాలన్నారు. కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, అంగన్వాడీ ఆయాలు పాల్గొన్నారు.

కోడేరు : తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరమని ఎత్తం సర్పంచ్ సాయిని వరలక్ష్మి అన్నారు. మండల పరిధిలోని ఎత్తం గ్రామంలో మంగళవారం అంగన్వాడి సూపర్వైజర్ శోభారాణి తల్లిపాల ప్రాముఖ్యతను అవగాహన కల్పించేందుకు బాలింతలకు అంగన్వాడీలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అప్పుడే పుట్టిన బిడ్డకు ముర్రపాలు ఇవ్వడం ద్వారా రోగ నిరోధక శక్తి పెంపొందుతుంద న్నారు. అలాగే పుట్టిన బిడ్డకు కనీసం ఆరు నెలల వరకు అయినా తల్లిపాలు త్రాగించాలన్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, బాలింతలు ఉన్నారు.

బల్మూరు : తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాలను మండలంలోని అన్ని అంగన్వాడి కేంద్రంలో నిర్వహించుటకు ఏర్పాట్లు చేశారని టీడీపీ లక్ష్మీ తెలిపారు. తల్లిపాల ఆవశ్యకత గూర్చి తల్లులకు గర్భిణీలకు తెలియజేశారు. పుట్టిన వెంటనే గంటలోపు తల్లిపాలు ఇవ్వడం, ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వడం గూర్చి అవగాహన కల్పించారు. తల్లిపాల వారోత్సవాలలో భాగంగా మండలంలోని అన్ని అంగన్వాడి కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాలను ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో సీడీపీఓ లక్ష్మీ, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు సర్పంచ్‌లు సూపర్వైజర్ నిర్మల, భారతి అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.



కార్మిక గర్జనను జయప్రదం చేయండి

• రాష్ట్ర కార్యదర్శి కిరణ్



ఊట్కూర్ : హైదరాబాద్‌లో ఈ నెల 4న జరగబోయే "కార్మిక గర్జన" ను విజయవంతం చేయాలని బీటీసీ రాష్ట్ర కార్యదర్శి కిరణ్ కోరారు. మంగళవారం ఉట్కూరు లో తెలంగాణ ప్రగతిశీల భవన, ఇతర నిర్మాణ కార్మిక సంఘం రి నెం హెచ్ -74 (అనుబంధం ఐ ఎఫ్ టీ యూ) ఆధ్వర్యంలో జనరల్ బాడీ మండల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బీటీసీ అధ్యక్షులు నాగేష్ అధ్యక్షత వహించగా ముఖ్య వక్తగా బీటీసీ రాష్ట్ర కార్యదర్శి , బీటీసీ జిల్లా ఉపాధ్యక్షులు చెన్నప్ప,పీడీ ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి అజయ్ మాట్లాడుతూ 60 సంవత్సరాలు నిండిన భవన మరియు ఇతర నిర్మాణ కార్మికులందరికీ ఆరు వేల కనీస పెన్షన్ చెల్లించాలని, భవన నిర్మాణ కార్మికులకు డబల్ బెడ్రూం ఇవ్వాలని, స్థలం ఉన్న వారికి రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షలు, కేంద్ర ప్రభుత్వం రూ. 5 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రమాద మరణానికి రూ.10 లక్షలు చెల్లించాలని, సహజ మరణానికి రూ. ఐదు లక్షలకు పెంచాలని, శాశ్విత అంగవైకల్యానికి రూ.10 లక్షలు చెల్లించాలని, పెళ్లి కానుక, ప్రసూతి సాయం రూ.30 వేల నుంచి లక్షకు పెంచాలని సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు కార్మికులకు మోటార్ సైకిల్ ఇవ్వాలని, కార్మిక శాఖలో ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే మండలంలోని పెద్దపొర్ల, చిన్నపొర్ల, ఎడివెల్లి, పగిడి మారి, అవుసలోన్ పల్లి తదితర గ్రామాల్లో ఆగస్టు 4న జరగబోయే కార్మిక గర్జన సభను విజయవంతం చేయాలని ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు కిట్టు, భాస్కర్, చిన్న బాలు ,కోల్ల కృష్ణయ్య హను మంతు, మల్లేష్,నక్క నరసింహులు, రాజు,నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక ఫెడరేషన్ ఏర్పాటు చేయాలి

• నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు



ధరూరు : వాల్మీకి బోయలకు ప్రత్యేక ఫెడరేషన్ ఏర్పాటు చేసి ఉపాధిని కల్పించాలని కోరుతూ నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు మంగళవారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధికంగా జనాభా కలిగిన నడిగడ్డ ప్రాంతమైన గద్వాల నియోజకవర్గంలో వాల్మీకి బోయలు అత్యధికంగా ఉన్నారన్నారు. వాల్మీకి బోయలకు కె టి.దొడ్డి మండల కేంద్రంలో ప్రత్యేక ఫెడరేషన్ ఏర్పాటు చేసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను ఏ విధంగా అందజేస్తుందో వాల్మీకి బోయ కులస్తులకు కూడా ప్రత్యేక ఫెడరేషన్ ఏర్పాటు చేసి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఉపాధి సంక్షేమం కోసం రూ. 2 లక్షలు కేటాయించాలని వినతిలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి సమన్వయ కర్తలు అంజి, బీమన్‌గౌడ్, ఉరుకుంద. ఉల్లిగప్ప. సుభాను, జెంగిలప్ప, సుభాష్, దస్తగిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

• కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు



అలంపూర్ : ఎస్సీ బాలుర వసతి గృహ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు కోరారు. మంగళవారం కేవీపీఎస్ అల్లంపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఎస్సీ హాస్టల్లో నెలకొన్న సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ఎస్సీ బాయ్స్ హాస్టల్ విద్యార్థులకు ప్రభుత్వం నుంచి రావాల్సిన కాస్మోటిక్ చార్జీలు రెగ్యులర్గా రావడం లేదని, మెనూ ప్రకారం హాస్టల్ విద్యార్థులకు భోజనం అందించాలని ఇటీవల కురిసిన భారీ వర్షాలకు హాస్టల్ గదులన్ని తడిసి ఇమ్ము తీసుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. హాస్టల్లో ఫిల్టర్ నీటి కోసం కేటాయించిన మిషన్ చెడిపోయి నిరుపయోగంగా ఉందని,దానికి మరమ్మతులు చేపట్టి విద్యార్థులకు ఫిల్టర్ వాటర్ అందించాలని, మరుగుదొడ్లు ఉన్న నీటి సౌకర్యం లేక పిల్లలు అరు బయటకి పోతున్నారని అన్నారు. భవనం పైకప్పు నుంచి పెచ్చులు ఊడి పడుతున్నాయని అన్నారు. తక్షణమే అధికారులు భవనం పైకప్పు తొలగించి కొత్తగా స్లాప్ వేసి మరమ్మతులు చేయాలని అన్నారు. ప్రభుత్వం నుంచి విద్యార్థులకు రావాల్సిన దుస్తులు ,దుప్పట్లు , పెట్టెలు, ప్లేట్లు , గ్లాసులు, బ్యాగులు, చెప్పులు తదితర వస్తువులు ఇంకా రాలేదని పేర్కొన్నారు. హాస్టల్లో పాములు, తేళ్లు సంచరిస్తున్నాయని, విద్యార్థులు రాత్రి వేళల్లో బిక్కు బిక్కుమంటూ కాలం గడుపుతున్నారని వాపోయారు. హాస్టల్‌కు సరిపడా పర్మి నెంట్ వర్కర్స్‌ను నియమించాలని, లేని చో ఆందోళనలు చేస్తామని హెచ్చరి ంచారు. సర్వేలో కేవీపీఎస్ జిల్లా కమిటీ సభ్యులు నాగరాజు, ప్రజా నాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆశన్న తదితరులు పాల్గొన్నారు.

పుట్టిన బిడ్డకు ముర్రుపాలు పట్టించాలి : సీడీపీఓ



అలంపూర్ : పుట్టిన బిడ్డకు ముర్రుపాలు పట్టించాలని సీడీపీఓ సుజాత అన్నారు. మంగళవారం తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా అలంపూర్ పట్టణంలోని రెండవ అంగన్వాడీ సెంటర్‌లో గర్భిణులు, కిశోర బాలికలకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ మాట్లాడుతూ ఆరు నెలల వరకు బిడ్డకు తల్లిపాలు తప్పనిసరి పట్టించాలని, తల్లిపాలే బిడ్డకు త్వరగా జీర్ణం అవుతాయని, తల్లిపాలు పట్టించడం వల్ల వ్యాధి నిరోధక శక్తి పెరిగి వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. తల్లికి కూడా రొమ్ము క్యాన్సర్ రాకుండా ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ లక్ష్మీదేవి, అంగన్వాడీలు ఏమేలమ్మ, శాంతమ్మ, నర్మదా, మాధవి, భారతి, లక్ష్మీకాంతమ్మ, రూపాపియ, సావిత్రి, వరలక్ష్మి, లక్ష్మీదేవిలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

పశువులకు టీకాలు వేయించాలి : సర్పంచ్



ఊట్కూర్ : పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని చిన్న పొర్ల సర్పంచ్ మాలిపటేల్ రవీందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని చిన్న పొర్ల గ్రామ పశు వైద్యశాలలో గేదెలు , ఎద్దులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేసే కార్యక్రమాన్ని సర్పంచ్ ప్రారంభి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గేదెలు , ఎద్దులకు ఎఫ్ఎంటీ టీకాలు వేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది శివప్రసాద్, బాలరాజ్‌లతో పాటు పశువుల పెంపకందారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

దళిత కుటుంబాన్ని ఆదుకోవాలి

• సీపీఎం నాయకులు సింగిరెడ్డి మద్దిలేటి



ఉండవల్లి : అల్పపీడన ప్రభావంతో ఇటీవల కురిసిన వర్షానికి మండలంలోని తక్కశిల గ్రామంలో మట్టి మిద్దె కూలిపోయి ప్రమాదంలో నుంచి బయటపడిన దళిత కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని సీపీఎం నాయకులు సింగిరెడ్డి మద్దిలేటి అన్నారు. మంగళవారం గ్రామంలోని ప్రమాదం నుంచి బయటపడిన బాధిత దళిత కుటుంబాన్ని పరామర్శించారు. మట్టిమిద్దె కూలి కుటుంబ సభ్యుల మీద పడే సమయంలో ప్రమాదం నుంచి బయటపడడం జరిగిందని లక్ష్మీదేవి, వెంకటేశ్వర్లు అల్లుడు బిడ్డ సంతానం కూడా ప్రమాదం నుంచి బయటపడ్డారని తెలిపారు. వెంకటేశ్వర్లుకి కాళ్లకి స్వల్ప గాయాలైనట్లు పేర్కొన్నారు. పగలు సమయంలో మిద్దె కూలిపోవడంతో ప్రమాద నుంచి బయటపడ్డామని, రాత్రివేళ జరిగి ఉంటే కుటుంబమంతా పెద్ద ప్రమాదంలో పడేవారని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే అబ్రహం ఆ కుటుంబాన్ని ప్రభుత్వపరంగా సాయం అందించే విధంగా కృషి చేయాలని, బాధిత కుటుంబానికి గృహలక్ష్మీ పథకాన్ని వర్తింపజేయాలని కోరారు.

పోలింగ్ కేంద్రాల మార్పులకు ప్రతిపాదనలు : కలెక్టర్





నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ఓటర్ల సౌకర్యార్థం పోలింగ్ కేంద్రాల మార్పులు, చేర్పులకు ప్రతిపాదనలు రూపొందించడం జరిగిందని కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. మంగళవారం ఐ డీ ఓ సీ కాన్ఫరెన్స్ హాల్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ సాధారణ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఓటర్ల సౌకర్యార్థం ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ జిల్లాలో పలు పోలింగ్ కేంద్రాల మార్పులు, చేర్పులకు సంబంధించిన ప్రతిపాదనలు రూపొందించడం జరిగిందని తెలిపారు. శాసనసభా నియోజకవర్గాల వారీగా కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, వేరే ప్రాంతానికి తరలించాల్సిన పోలింగ్ కేంద్రాలు, పోలింగ్ కేంద్రాల పేర్ల మార్పు, ఓటర్ల సంఖ్య ఆధారంగా ఒకే పోలింగ్ స్టేషన్‌లో విలీనం అయ్యే పోలింగ్ కేంద్రాల వివరాలతో కూడిన ప్రతిపాదనలపై రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో చర్చించారు. ఐజలో ఉన్న పురాతన కాలం నాటి, శిథిలావస్థకు చేరిన భవనాలలో కొనసాగుతున్న పోలింగ్ కేంద్రాలను వేరేచోటికి మార్చడం జరిగిందని, 1400 పైగా ఉన్న ఓటర్లు కలిగిన పోలింగ్ స్టేషన్ల పరిధిలో కొత్త పోలింగ్ కేంద్రం ఏర్పాటు, కొత్తగా ఏర్పడిన కాలనీల పరిధిలో కొత్త పోలింగ్ స్టేషన్ ఏర్పాటు, రెండు కిలోమీటర్లు అంతకంటే ఎక్కువ దూరంలో పోలింగ్ స్టేషన్లు ఉన్న ప్రాంతాలను గుర్తిస్తూ కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు రూపొందించినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో మొత్తం 592 పోలింగ్ కేంద్రాలు ప్రతిపా దించడం జరిగిందని వివరించారు. ఈ ప్రతిపాదనలను ఆమోదం నిమిత్తం ఆగస్టు 4వ తేదీ లోపు ఎన్నికల సంఘా నికి పంపనున్నామన్నారు.మార్పులు, చేర్పులు జరిగిన పో లింగ్ కేంద్రాలపై ఓటర్లకు తెలిసేలా క్షేత్రస్థాయిలో విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు ప్రస్తావించిన పలు అంశాలపై అవగాహన కల్పిస్తూ, సందే హాలను నివృత్తి చేశారు. ఎక్కడైనా డూప్లికేషన్ ఉన్నట్లు గుర్తిస్తే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ సమా వేశంలో సుబాన్, తరు ణ్ కుమార్, ఆంజనేయులు, నర్సిములు , ఎన్నికల సూపరి ంటెండెంట్ వరలక్ష్మి, సురేష్, కరుణాకర్ వివిధ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు సిద్ధం కావాలి ..

జిల్లాలో పూర్తిస్థాయి ఏర్పాట్లతో ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. మంగళ వారం జిల్లా ఐ డీ ఓ సీ సమావేశపు హాల్‌లో జిల్లా ఎస్పీ సృజన , జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ్ చౌహాన్ ల తో కలిసి గద్వాల్, ఆలంపూర్ నియోజకవర్గాలలోని సెక్టార్ అధికారులు, పోలీస్ అధికారులతో వచ్చే సాధారణ శాసన సభ ఎన్నికలకు జిల్లాలో చేపట్టవలసిన చర్యలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సెక్టార్ జోనల్ అధికారులుగా నియమించబడే అధికారులు తమ సెక్టార్ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి చేపట్టవలసిన పనులను గుర్తించి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించాలని తెలిపారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలోని రెండు నియోజకవర్గాలలో 592 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, సెక్టార్ జోనల్ అధికారులుగా నియమించబడే అధికారులు తమ సెక్టార్ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి సమస్యలను గుర్తించి నివేదిక అందించాలనిఆదేశించారు.గ్రూపులుగా ఉండి బయ్ ఎదుతున్నారా, లిక్కర్, కాష్ ఓటర్లకు ఆశచూపి ఓటు దుర్వినియోగం చేస్తున్నారా, రెండు కులాల మధ్య గొడవలు ఏమైనా ఉన్నాయని గుర్తిం చాలని, మీ పరిదిలో ఎంత మందిని గుర్తించారో. ప్రజల సమక్షం లో సంతకాలు తీసుకోవాలన్నారు.ఎస్పీ సృజన మాట్లాడుతూ జిల్లాలో 44 సెక్టార్లు ఉన్నాయని, ప్రతి సెక్టార్‌లో రెవెన్యూ, పోలీస్ అధికారులు ఉంటారని, ఎన్నికల డ్యూటీ చేసే క్రమంలో ఏదైనా సమస్య వస్తే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. సమావేశంలో సూపరింటెండెంట్ వరలక్ష్మి పాల్గొన్నారు.

తల్లిపాలే బిడ్డకు శ్రేష్ఠం..

తల్లిపాలే బిడ్డకు శ్రేష్ఠం అని, బిడ్డకు తల్లిపాలు పట్టించాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి సూచించారు. మంగ ళవారం కలెక్టర్ చాంబర్‌లో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖలతో ఆగస్టు 1 నుంచి 7వ తేదీ వరకు నిర్వహించే ప్రపంచ తల్లి పాల వారోత్సవ కార్యక్రమాలపై పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తల్లి పాల వారోత్సవాల్లో తల్లిపాలు బిడ్డకు ఎంత ముఖ్యమో వివరించాలని, తల్లిపాల సంస్కృతిని పరిరక్షించాలని, బిడ్డకు తల్లిపాలు పట్టించేలా ప్రచార కార్యక్రమాలను అమలు చేయాలని తెలిపారు. బిడ్డ పుట్టిన మొదటి గంటలోనే తల్లిపాలు అందించడం, మొదటి ఆరు నెలల వయసు వరకు తల్లిపాలు మాత్రమే పట్టించేలా చూడడం, ఆరు నెలల తర్వాత అనువైన కుటుంబ ఆహారం తల్లిపాలతో అదనంగా అందించడం తదితర విషయాలపై, పోషణ విధానంపై,పోషకాహారంపై వివరించాలని అన్నారు. తల్లిపాలు కొనసాగించకపోతే కలిగే నష్టాలపై జాగ్రత్తలు చెప్పాలని తెలిపారు. జిల్లాలో 3415 మంది గర్భిణులు ఉన్నారని, గర్భిణులు, బాలింతలకు తల్లి పాల ప్రాముఖ్యతపై ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలు, ఏరియా ఆసుపత్రులలో పోస్టర్లు, ఛార్టర్స్ ద్వారా ప్రచార కార్యక్ర మాలు చేపట్టాలని అన్నారు. ఇది ఒక సామాజిక బాధ్యతగా తీసుకోవాలని,ప్రతి గ్రామంలో అంగన్వాడీ, ఆశా, గ్రామ పంచాయతీ సిబ్బందితో ర్యాలీలు చేపట్టి ప్రజలందరికీ తెలి సేలా ప్రచారం నిర్వహించాలని అన్నారు. జిల్లా, మండల మహిళా సభ్యులతో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. సభల ద్వారా వైద్య , అంగన్వాడీ, ఆశా సిబ్బందితో తల్లిపాలు శిశువులకు ఎంతో అవసరమో చెప్పాలని, అంగన్వాడీ, ఆశా సిబ్బంది గర్భిణులు, బాలింతల ఇళ్లకు వెళ్లి తల్లిపాల ప్రయోజనాలపై వివరించాలన్నారు.ఈ కార్యక్రమంలో , మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారి ముసాయిదా బేగం , జిల్లా వైద్యాధికారి డాక్టర్ శశి కళ, నర్సింహా , అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి : కలెక్టర్



నారాయణపేటటౌన్ : సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష వైద్య అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ సమావేశం మందిరంలో రివ్యూ ఆఫ్ హెల్త్ డిపార్ట్మెంట్, సీజనల్ వ్యాధులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సీజనల్ వ్యాధులను అరికట్టాలని అన్నారు. ఆస్పత్రులలో బెడ్స్ పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆస్పత్రు లను తనిఖీ చేయాలని మందులు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. సబ్ సెంటర్లను తనిఖీ చేయాలని ఆదేశించారు. ప్రతి సబ్ సెంటర్లలో సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులు ఏఎన్ఎం , ఆశా కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించి పరిస్థితులను పరిశీలించాలన్నారు. గ్రామా ల్లో దోమల నివారణకు ఫాగింగ్ చేయాలన్నారు. హాస్టల్లో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహిం చాలన్నారు. మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఒపీ చక్కగా నిర్వహించాలని అన్నారు.డెంగీ కొరకు సెపరేట్ వార్డ్ పెట్టాలని సూచించారు. ఈ సమావేశంలో డీఎంహెచ్వో రామ్ మనోహర్‌రావు, ఆసుపత్రి సూపరింటెండెంట్ రంజిత్, డాక్టర్ సౌభాగ్య లక్ష్మి , డాక్టర్ శైలజ, బీక్షపతి ప్రోగ్రామ్అధికారి, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఎకరాకు నీరందిస్తాం : ఎమ్మెల్యే



ధరూర్ : గద్వాల నియోజకవర్గంలోని ధరూర్ మండలంలోని ర్యాలం పాడు రిజర్వాయర్‌కు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి మోటార్లను ఆన్ చేసి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే , వైస్ ఎంపీపీకి శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. గత వారం రోజులుగా నెట్టెంపాడు, కుడి ఎడమ కాల్వకు నీటిని విడుదల చేశారు. జూరాల ఎగువ ప్రాంతంలో భారీ వర్షాలు పడటంతో జూరాలకు వస్తున్న వరద ను దృష్టిలో పెట్టుకుని జూరాల బ్యాక్ వాటర్ నుంచి నెట్టెంపాడు ప్రాజెక్టు ఎత్తిపోతల ద్వారా నీరందించడానికి పంపు మోటార్లను ఆన్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లాలో ప్రతి ఎకరాకు నీరందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గత సంవత్సరం భారీ వర్షాలు కురియడంతో జూరాల నిండుకుండలా మారిందని, జూరాల జలాశయం నుంచి రిజర్వాయర్లను పూర్తి స్థాయిలో నింపినట్లు పేర్కొన్నారు. రిజర్వాయర్ల కాలువల ద్వారా ప్రతి గ్రామంలోని చెరువులు, కుంటలు నింపడమే కాక ప్రతి ఎకరాకు సాగునీరందిస్తున్నట్లు తెలిపారు. గత ఏడాది నడిగడ్డలో రెండు పంటలకు నీరందించడంతో పుష్కలంగా రైతుల ఇంట సిరులు కురిపించాయన్నారు. ఈ రిజర్వాయర్లో కొంత నీటి లీకేజీ సమస్యలు ఉన్నాయి.. ప్రభుత్వానికి నివేదికను ప్రతిపాదించినట్లు వివరించారు. సంవత్సరం లోపు సమస్యలను పరిష్కరించి రైతులకు నాలుగు టీఎంసీల నీటిని అందించి రెండు పంటలకు చివరి ఆయకట్టుకు నీరందించే విధంగా కృషి చేస్తామన్నారు. త్వరలోనే గట్టు ఎత్తిపోతల పథకం పనులు పూర్తి చేసుకొని రైతులకు నీటిని అందించే విధంగా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఖరీఫ్‌లో రైతులు సాగు చేసిన పంటలకు నీటిని అందించే విధంగా చర్యలు చేపడ్తామని తెలిపారు. తెలంగాణలో రైతు సంక్షేమానికి కేసీఆర్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని అన్నారు. రైతులు సైతం అధికారులకు సహకరించాలని, రైతులు నీటిని వృధా చేయకుండా నీటిని విడుదల చేయడం జరుగుతుందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం కేసీఆర్ అభివృద్ధి పథకాలను ప్రవేశ పెడుతూ దేశానికే మార్గదర్శకంగా నిలుస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీధర్ గౌడ్, జెడ్పీటీసీ రాజశేఖర్ , వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, సర్పంచ్లు కర్రెమ్మ , మహబూబ్, మండలం రైతు బంధు సమితి అధ్యక్షుడు ఈశ్వరయ్య, బీఆర్ఎస్ నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సర్వారెడ్డి, శ్రీరాములు, భీమ్‌రెడ్డి, విజయ్‌రెడ్డి, రాఘవేంద్ర రెడ్డి, హనుమంతు రెడ్డి, నాగన్న, మండలం పార్టీ యూత్ అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి, ఉపాధ్యక్షుడు జాంపల్లి భరతసింహా రెడ్డి, నీటి పారుదల శాఖ అధికారులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు , యూత్ సభ్యులు పాల్గొన్నారు.

అవమానాలు భరించలేకే పార్టీ మారా..

• జెడ్పీ చైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య



ధరూర్: అధికార బీఆర్ఎస్‌లో గత నాలుగేళ్లలో తను అనేక అవమానాలు ఎదుర్కొనీ తీవ్ర మనస్థాపాన్ని గురై కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు జెడ్పీ చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య అన్నారు. మంగళవారం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రం లోని హిమాలయ ఫంక్షన్ హాల్ లో జెడ్పీ చైర్ పర్సన్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల ఆత్మీయ సమావేశంలో ఆమె మాట్లాడుతూ బీఆర్ఎస్ స్థానిక నాయకులతో అనేక అవమానాలకు గురై మనస్థాపం చెంది బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. తను స్థానికురాలని కాననే అపోహాలు కొంతమందిలో ఉన్నాయని, గతం లో ఇక్కడ పాలించిన నాయకులు స్థానికేతరులే కదా అని ప్రశ్నించారు. బలహీనవర్గాలకు రాజ్యాధికారం రావాలనే తపనతోరాజకీయాలలోకి వచ్చినట్లు వివరించారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. అంతేగాక జర్నలిస్టుల ఇళ్లస్థలాల కోసం అహర్నిశలు కృషి చేస్తానని, ఎమ్మెల్యేగా ఎంపికైన మరు క్షణం జర్నలిస్టులకు ఇండ్లు కేటాయించేలా కృషి చేస్తానని అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు బండ్ల చంద్రశేఖర్ రెడ్డి, అమరవాయి కృష్ణారెడ్డి, గట్టు సత్యనారాయణ,కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



సీఎం చిత్రపటానికి పాలభిషేకం

జోగులాంబ గద్వాల : టీఎస్ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ కెబినెట్ ఆమోదం తెలుపడంతో మంగళవారం గద్వాల ఆర్టీసీ డీఎం ఆర్. మంజుల ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో డిపో సీఐ, ఉద్యోగులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రదేశాల్లో ..
మద్యం సేవిస్తే కఠిన చర్యలు : ఎస్ఐ



గట్టు : బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తీసుకుం టామని ఎస్ఐ నందికర్ మంగళవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. బహిరంగ ప్రదే శాల్లో మద్యం సేవించడం చట్టరీత్యా నేరమని, పట్టుబడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చ రించారు. రోడ్ల వెంబడి బహిరంగ ప్రదేశాల్లో కొందరూ మద్యం సేవిస్తూ ప్రజలకు ఆటంకం కలిగిస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతిరోజూ పెట్రోలింగ్ నిర్వహి స్తున్నట్లు చెప్పారు. నిబంధనలకు వ్యతిరేకంగా ఆటోలో అత్యధిక సంఖ్యలో ప్రయాణికులను ఎక్కించుకొని ప్రయాణం చేస్తున్నారని, అలాంటి వారిపై కూడా చర్యలు తీసుకుంటా మన్నారు. లైసెన్సు లేకుండా ప్రయాణించే వారిపై చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు.

ఎల్ఐసీ ఉద్యోగుల నిరసన



జోగులాంబ గద్వాల : లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఉద్యోగులు మంగళవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో డెమో స్ట్రేషన్స్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గద్వాల్ బ్రాంచ్ సెక్రటరీ రంగరావు మాట్లాడుతూ ఫ్యామిలీ పెన్షన్ 30శాతం ఎల్ఐసీ బోర్డు కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించి దాదాపుగా నాలుగు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ దానిపై తుది నిర్ణయాన్ని ప్రకటించడానికి కేంద్ర ప్రభుత్వం అధికారికంగా వెనుకడుగులు వేస్తుందన్నారు. నేషనల్ పెన్షన్స్ స్కీంలో భాగంగా ఉద్యోగులందరికీ మేనేజ్మెంట్ తరఫున 14శాతం జమ చేయాలని గత సంవత్సరం బడ్జెట్ లోనే కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని, దీనిని బ్యాంకింగ్ రంగంలో అమలు చేస్తున్నారు కానీ ఇన్సూరెన్స్ ఉద్యోగులకు ఇంకాను వర్తింప చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అకారణంగా నిలుపుదల చేసిన అడిషనల్ క్యాజు వల్‌ను పునరుద్ధరించాలని, వెంటనే నియామకాలు చేపట్టాలని కోరారు.

నేటి నుంచి పశువులకు టీకాలు

ఆత్మకూరు : మండలంలోని పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు, లంపి స్కిన్ వ్యాధి నివారణ టీకాలు బుధవారం నుంచి నుంచి 31 ఆగస్టు వరకు టీకాలు వేయనున్నట్లు జిల్లా వైద్యాధికారి డాక్టర్ కె వెంకటేశ్వర్ రెడ్డి, ఆత్మకూరు పశువైద్య సహాయ సంచాలకులు డాక్టర్ కే శ్రీనివాస్, పశు వైద్యాధికారి కే రమేష్ మంగళవారం ఓ సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. పశువులు వ్యాధుల బారిన పడకుండా తప్పనిసరిగా టీకాలు వేయించాలని రైతులకు సూచించారు.